ANDHRA JYOTI, Vijayawada  Regd. No. 375  ఉదయం  ★★  Telephone: 1343

11-3-64

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120467

సంపుటి 4 :: సంచిక 248 | విజయవాడ, మార్చి 11, 1964 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

చందారేట్లు

| | మామూలు | పోస్టేజీతో |
|---|---|---|
| | రూ. పై | రూ. పై |
| సంవత్సరానికి | 28.00 | 31.00 |
| ఆరు మాసాలకు | 14.00 | 15.50 |
| మూడు మాసాలకు | 7.00 | 7.90 |
| ఒక మాసానికి | 2.40 | 2.65 |

మ్యానేజింగ్ డైరెక్టర్ - ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ప్రాసెస్ బ్లాకులు
ఆటోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
వివరాలకు (పంపి సమాచారము ప్రార్థనీయం:
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

# ఆహార ధాన్యాల పంపిణీపై ప్రభుత్వం అజ్మాయిషీ

## ధరల పెరుగుదలను నిరోధించడానికి అవసరమని లోకసభలో శ్రీ టి. టి. కృష్ణమాచారి స్పష్టీకరణ

## టోకు వ్యాపారంపై విధినిషేధాలను విస్తరింపచేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధం కావాలని ఆర్థిక మంత్రి ప్రకటన

### తన ప్రతిపాదనలు ప్రభుత్వం పారిశ్రామిక విధానానికి అనుగుణంగానే వున్నవని సమర్థన

న్యూఢిల్లీ, మార్చి 10—

బిజినెస్ బడ్జెట్టుపై లోకసభలో సాధారణ చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సమాధానమిస్తూ ధరల పెరుగుదలను అరికట్టడానికి "కీలక స్థానాలలో" ఆహార ధాన్యాల పంపిణీపై ప్రభుత్వం అజ్మాయిషీ మరింత పెంచవలసి వుంటుందని అన్నారు.

టోకు వ్యాపారంలోను, ఆహార ధాన్యాల ఉత్పత్తి విషయంలోను విధి నిషేధాలను విస్తరింప జేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా వుండాలని ఆయన ఉద్ఘాటించారు.

ఆహారంలో ఈకొరత ఇలాగే వున్నపక్షంలో వీలయినంత త్వరలోనే పంపిణీపై ఏదో ఒక రూపంలో కంట్రోల్ విధించడానికి దేశం సిద్ధం కావాలని ఆర్థిక మంత్రి చెప్పారు.

గుత్త సంస్థల దైనందిన వ్యవహారాలను గురించి ధర్యాప్తు జరపడానికి నియమించనున్న కమిషన్ గుత్త సంస్థలలోను, సంపద కేంద్రీకరణ విషయంలోను ఎలా వ్యవహరించాలన్న విషయమై ఒక 'మసాయిదా బిల్లును" తయారు చేస్తుందని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. ఈపనికి "సంవత్సరాలు" అవసరం లేననికూడా ఆయన అన్నారు.

ఈ ముసాయిదా బిల్లులను పార్లమెంట్‌చే సత్వరమే ఆమోదించబడేటట్టు చేయడానికి కృషి జరిగిన పక్షంలో చట్టాన్ని అమలు జరపడానికి కమిషన్ ప్రయత్నించవచ్చునని ఆయన అన్నారు.

#### పరిపాలనా సంస్కరణల విభాగం

హోం మంత్రిత్వ శాఖల "పరిపాలనా సంస్కరణల విభాగాన్ని" ఖండించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ విభాగం పార్లమెంటు సంఘాలు చేసిన సిఫారసులను పరిశీలించి, వాటిని వెంటనే అమలు పరచడానికి కృషి చేస్తుందని శ్రీ కృష్ణమాచారి వెల్లడించారు.

#### సహకార బ్యాంకులు సాధించిన అభివృద్ధి

గత 15 సంవత్సరాలలోను సహకార బ్యాంకులు సాధించిన అభివృద్ధిని గురించి ప్రసంగిస్తూ, జాయింట్ స్టాక్ కమ్మర్షియల్ బ్యాంకుల పర్యవేక్షణకు, రిజర్వుబ్యాంకికి గల అధికారాలు సహకార బ్యాంకులకు వర్తించడంలేదని ఆయన అన్నారు.

రిజర్వు బ్యాంకి చట్టబద్ధమైన పర్యవేక్షణ క్రింద లేని సహకార బ్యాంకుల ప్రస్తుత పరిస్థితిని గురించి సమీక్షించవలసిన అవసరం కలదని ఆయన అన్నారు.

బడ్జెట్టు పై చర్చలో కొంతమంది సభ్యులు కేవలం రాజకీయ లక్ష్యాలతో ప్రసంగించారని, ఈ సందర్భంలో తమ బడ్జెట్ ప్రధాన ఆశయాలనే విస్మరించారని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

బడ్జెట్టు ప్రధాని నెహ్రూ విధానాలను గాని ప్రభుత్వ విధానాలనుగాని ప్రతిబింబించడం లేదన్న విమర్శను ఆర్థికమంత్రి త్రోసిపుచ్చారు.

ఇది తన వ్యక్తిగతమైన బడ్జెట్టు అని చెప్పడం "పనితనమని" ఆయన అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

### లోకంతీరు

"నీకు రోజూ మీ వూరెళ్ళడానికి టిక్కెట్టుకి రెండణాలు తక్కువ వస్తుందిలాగుందే!"

### గండం గడచి బయటపడిన కుటుంబం

#### బాద్‌పూర్ రైలుప్రమాదంలో ఆశ్చర్యకరమైన సంఘటన

కటక్, మార్చి 10— నిన్న బాద్‌పూర్ వద్ద ప్రమాదానికి గురి అయిన మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్ రైలు మొదటి పెట్టెలో ప్రయాణం చేస్తున్న ఒక కుటుంబం మొత్తం ఎట్టి అపాయం లేకుండా గండం నుంచి బయటపడిన ఉదంతం నే డిక్కడ తెలియవచ్చింది.

రైల్వే ఉద్యోగి శ్రీ వి. వెంకటేశన్ భార్య, ఏడుగురి పిల్లలతో విశాఖపట్నం నుంచి హౌరా వెడుతున్నారు. పిల్లలలో రెండు నెలల పసిపాప దగ్గర నుంచి యుక్తవయస్సు వచ్చిన వారి వరకు వున్నారు.

ప్రమాదంలో పెట్టెలోనివారు తీవ్ర గాయాలకు లోనుకావడమో, లేక చనిపోవడమో జరిగింది అయితే అదృష్టవశాత్తు శ్రీ వెంకటేశ్వరన్ కుటుంబంలోని వారి కెవరికీ ఎట్టి అపాయం కలుగలేదు. అంతేకాక రెండు నెలల శిశువు కూడా క్షేమంగానే వున్నది.

### టాల్బట్ ఇండియా పర్యటనపట్ల నిరసన

#### ఢిల్లీలోని అమెరికన్ దౌత్య కార్యాలయం వద్ద ప్రదర్శనలు

న్యూఢిల్లీ, మార్చి 10—అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి ఫిలిప్స్ టాల్బట్ ఇండియా పర్యటనకు నిరసనగా అమెరికా దౌత్యకార్యాలయం ముందు నిన్న మూడు వందలమంది ప్రదర్శనలు జరిపారు.

"టాల్బట్ వెనక్కి వెళ్లాలి" "కాశ్మీర్ అమ్మకానికి లేదు"అని ఆ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

దౌత్యకార్యాలయం చుట్టూ పెద్దఎత్తున పోలీసు బందోబస్తు జరిగింది. ఈ ప్రదర్శనను కమ్యూనిస్టు పార్టీ ఢిల్లీ శాఖ నిర్వహించింది. వీరు బ్రిటిష్ దౌత్యకార్యాలయం ముందు కూడా ప్రదర్శనలు జరిపారు.

### ప్రధాని నెహ్రూతో ఫిలిప్స్ టాల్బట్ భేటీ

న్యూఢిల్లీ, మార్చి 10—అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ ఫిలిప్స్ టాల్బట్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొని పదినిముషాలపాటు ఆయనతో సంభాషించారు.

శ్రీ నెహ్రూ ఆరోగ్యాన్ని గురించి తెలిసికొనడానికే తాను ఆయనను కలుసుకొన్నానని శ్రీ టాల్బట్ అన్నారు.

### మలేసియాలో ప్రజలకు సైనిక శిక్షణ

కొలాలంపూర్, మార్చి 10—సైనిక దళాలలోను, పౌర రక్షణలోను శిక్షణ గరపడానికి ప్రజలను రిక్రూట్ చేసుకొంటున్నట్టు మలేసియన్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

ఇండోనేసియాతో శాంతి సంప్రతింపులు విఫలమైన ఫలితంగా ఈ ప్రకటన వెలువడింది.

సోవియెట్ యూనియన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం న్యూఢిల్లీలో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొనినప్పటి ఫొటో

### జమ్మూలో బాంబు పేలుడు

#### ఒక భవనం దాగా దెబ్బతిన్నట్టు వార్త

జమ్మూ, మార్చి 10—జమ్మూనగరంలోని తలద్‌ఘటికాన్ ప్రాంతంలో నేటి ఉదయం ఒక బాంబు పేలింది. దీనివల్ల ఒక భవనం దాగా దెబ్బతిన్నది.

బాంబు పేలుడును గురించి సైనిక నిపుణులు పర్యాప్త జరుపుతున్నారు.

#### దేవా గ్రామంలో

జమ్మూకు 56 మైళ్ళ దూరంలో వున్న దేవా గ్రామంలో మొన్న శనివారంనాడు ఒక బాంబు పేలిన ఫలితంగా ఒక వ్యక్తికి, మూడు పశువులకు గాయాలు తగిలినవి.

పారా విద్రోహులు ఈ బాంబును పెట్టి వుంటారని భావిస్తున్నారు.

సింహళంలో మార్చి అయిదవ తేదీన సమ్మెచేసి, విద్యుచ్ఛక్తి సరఫరాను స్తంభింపజేసిన ఎలక్ట్రికల్ ఇంజనీర్లు టెక్నీషియన్‌లు మార్చి అరవ తేదీ మధ్యాహ్నం తిరిగి పనులలో చేరినట్టు కొలంబో వార్త

## సినో-సోవియెట్ సరిహద్దు కమిషన్

### చైనావారి అతిక్రమణల కారణంగా ఏర్పాటుచేసినట్టు ఢిల్లీలో స్పిరిడినోవ్ వెల్లడి

#### సింకియాంగ్‌నుంచి తమ దేశంలోకి అపారంగా వలస వస్తున్నారనిప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10—

చైనా ఇటీవల సరిహద్దులను ఉల్లంఘిస్తున్న ప్రాంతంలో రెండు దేశాల మధ్య సరిహద్దును గుర్తించే నిమిత్తం ఇటీవల సంయుక్తంగా సినో-సోవియెట్ సరిహద్దు కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

నిన్న ఇక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ విషయాన్ని సోవియెట్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ స్పిరిడోనోవ్ వెల్లడించారు.

సరిహద్దు వివాదాల పరిష్కారానికి బలప్రయోగానికి దిగరాదని అంతర్జాతీయ ఒప్పందం జరగాలని సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ వివిధ రాజ్యాధి నేతలకు పంపిన సందేశానికి అనుగుణంగా ఈ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని స్పిరిడోనోవ్ తెలియజేశారు.

ఇంతకు ముందు చైనీయులు తరచు సోవియెట్ సరిహద్దులను అతిక్రమించే వారని అయితే ఈ అతిక్రమణలు ఇటీవల కాలంలో బాగా పెరిగినవని సోవియెట్ ప్రతినిధి వర్గం నాయకుడు వివరించారు

ఈ సంయుక్త సంఘం ఇప్పటి వరకు ఎంత అభివృద్ధి సాధించినదీ తనకు తెలియదని ఆయన అన్నారు. తమ ప్రతినిధి వర్గం ఇండియా బయలుదేరిన రెండు వారాల తర్వాత వారు తమ పనిని ప్రారంభించి వుండవచ్చునని కూడా స్పిరిడోనోవ్ అన్నారు.

ఏ ప్రాతిపదికపై ఈ సంయుక్త సంఘం పని చేస్తుందని కొనసాగిస్తుందో అని ప్రశ్నించగా, సంబంధిత స్థంభాలు అదృశ్యమైన కొన్ని ప్రదేశాలలో సరిహద్దులను జాగ్రత్తగా పరిశీలించి గుర్తించేటట్టు ఏర్పాటు చేస్తారని ఆయన జవాబిచ్చారు.

సరిహద్దు వివాదాలను బలప్రయోగానికి దిగకుండా పరిష్కరించుకొనాలని సూచిస్తూ, ప్రధాని కృశ్చెవ్ పంపిన నూతన సంవత్సరం సందేశాన్ని చైనా ప్రభుత్వం ఆమోదించిందా అని ఒక విలేకరి ప్రశ్నించగా "నేను చెప్పజాలను. చైనా ప్రభుత్వం సమాధానాన్ని నేను పదవలేదు." అని స్పిరిడోనోవ్ సమాధానమిచ్చారు.

అంతకు ముందు ఆ ప్రతినిధి వర్గంలోని మరొక సభ్యుడు బోలట్‌మామ్‌బెటోవ్‌ను సింకియాంగ్‌నుంచి సరిహద్దు రాష్ట్రమైన కిర్గిజ్‌లోకి చైనీయుల అక్రమ ప్రవేశాన్ని గురించి ప్రశ్నించారు. మామ్‌బెటాల్ ఆ రిపబ్లిక్ మంత్రి మండలి అధ్యక్షుడు కూడా.

సింకియాంగ్ నుంచి తమ రిపబ్లిక్‌లో చైనీయులు అక్రమంగా వలస వస్తున్న వార్తలను ఆయన ధ్రువపరిచారు. సింకియాంగ్ నుంచి కిర్గిజ్‌కు పెద్ద ఎత్తున వలస రావడానికి కారణం సింకియాంగ్‌లో పరిస్థితి "అధ్వాన్నం" గా వుండడమేనని ఆయన చెప్పారు.

ఈ వలసలను అపవలసిందిగా చైనాకు సోవియెట్ యూనియన్ పలుసార్లు విజ్ఞప్తి చేసిందని ఆయన చెప్పారు. కిర్గిజ్‌లోకి వచ్చిన చైనీయు లందరికీ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని ఆయన తెలియజేశారు.

అయితే, వారికి సోవియెట్ పౌరసత్వం మాత్రం ఇవ్వలేదని ఆయన అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

### చాంబ్ ప్రాంతంలో ఇద్దరు భారతీయుల హత్య

#### పాక్ దుండగీడుల దుశ్చర్య

జమ్ము, మార్చి 10— జమ్ములోని చాంబ్ ప్రాంతంలోకి పాకిస్తాన్‌నుంచి అక్రమంగా ప్రవేశించిన కొంతమంది మొన్న ఇద్దరు భారతీయులను హత్యచేసినట్టు ఇక్కడకు వార్తలు చేరాయి.

పాక్ దుండగీడులు ఒక వ్యక్తి తలను గొడ్డలితో పగులగొట్టారని తెలియవచ్చింది.

అదే ప్రాంతంలో పెళ్ళి వారి బృందంపై వారు ఒక బాంబు విసిరారని, అయితే ఎవరూ గాయపడలేదని మరొక వార్త చేరింది.

ఆ ప్రాంతంలో భయోత్పాతాలను సృష్టించాలన్న లక్ష్యంతో గత కొద్ది రోజులుగా పాకిస్తాన్ పౌరులు తమ విద్రోహ కార్యకలాపాలు సాగిస్తున్నారు.

## జమ్మూ ప్రాంతంలో పాకిస్తానీయుల కాల్పులు

### ఇప్పటికీ కొనసాగుతున్నట్టు లోకసభలో రక్షణమంత్రి శ్రీ చావన్ ప్రకటన

#### మార్చి తొమ్మిదవతేదీ సంఘటనలో ఇద్దరు భారతీయ పౌరులు మరణించినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 10—

జమ్మూ ప్రాంతంలో ఇండియా, పాకిస్తాన్ సైనికుల మధ్య మార్చి అయిదవ తేదీన ప్రారంభమైన కాల్పులు నేటి ఉదయం వరకు కొనసాగుతునే వున్నవని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

శ్రీ ఎ.ఎం. తారిక్ అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు శ్రీ చావన్ సమాధానమిస్తూ, జమ్మూకు దక్షిణంగా 20 మైళ్ళ దూరంలో అంతర్జాతీయ సరిహద్దుకు ఈవల భారతీయ భూభాగంలో వున్న ఒక శ్మశాన వాటిక ప్రాంతంలో కాల్పులు జరుగుతున్నవని చెప్పారు.

పాకిస్తానీయులు మామూలు ఆయుధాలకు తోడు భారీ శతఘ్నులను కూడా వినియోగిస్తున్నారని ఆయన తెలియజేశారు.

ఆ ప్రాంతం నుంచి పాకిస్తాన్‌లను తొలగించి వేయడానికి ఇండియా ఏమి చర్యలను తీసుకొన్నదన్న ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, ప్రతిసారి భారతీయ సైనికులు ఎదురు కాల్పులు జరుపుతున్నారని, పాకిస్తానీయుల కాల్పులను సమితి పరిశీలకుల దృష్టికి తీసికొని వచ్చామని చెప్పారు.

ఇటీవల కాలంలో పాకిస్తాన్ యుద్ధ విరమణ రేఖ ఉల్లంఘన చర్యలు ఎక్కువయ్యి నందువల్ల ఎక్కువమందిపరిశీలకుల పంపించవలసిందని సమితిని కోరారా? అని అడుగగా ఆయన కోరామని అన్నారు.

మార్చి తొమ్మిదవ తేదీన పాకిస్తానీయులు జరిపిన కాల్పులలో ఇండియా పక్షాన ఇద్దరు పౌరులు మరణించారని, ఒక శిశువు గాయపడినదని ఆయన చెప్పారు.

అయిదారేడు తేదీలలో జరిగిన సంఘటనలలో ఎవరూ గాయపడలేదని, చనిపోలేదని ఆయన అన్నారు. పాకిస్తాన్ తరఫున ఎంత మంది గాయపడినదీ, ఎంతమంది మరణించినదీ తెలియదని చెప్పారు.

మార్చి అయిదవ తేదీ ఉదయం పాకిస్తాన్ సాయుధ దళాలు జమ్ముకు దక్షిణంగా 20 మైళ్ళ దూరంలో భారతీయ భూభాగంలో వున్న శ్మశాన వాటిక ప్రాంతంలో కాల్పులు ప్రారంభించాయని, ఇండియా, పాకిస్తాన్ కంపెనీ కమాండర్ల పతాక సమావేశం జరిగిన తర్వాత పాక్ సైనికులు శ్మశాన వాటికకు అభిముఖంగా వున్న భారతీయుల గస్తీ కేంద్రంపై కాల్పులు జరిపారని ఆయన అన్నారు.

అదే రోజు సాయంకాలం అదేప్రాంతంలో వున్న మరి రెండు భారతీయ గస్తీ కేంద్రాలపై పాకిస్తానీయులు కాల్పులు ప్రారంభించారని, మార్చి ఆరు, ఏడు తేదీలలో కాల్పులు కొనసాగాయి, తిరిగి రెండవ తేదీనుంచి నేటి ఉదయం వరకు అవి జరుగుతూనే వున్నవని ఆయన వివరించారు.

మార్చి అయిదారేడు తేదీలలో మన పక్షాన ఎవరూ గాయపడడం గాని, చనిపోవడం గాని జరుగలేదని, మార్చి తొమ్మిదవ తేదీన ఇద్దరు భారతీయ పౌరులు పాకిస్తాన్ కాల్పులకు గురియై మరణించారని, మరొక శిశువు గాయపడినదని ఆయన చెప్పారు.

ఈ సంఘటనలపట్ల సమితి పరిశీలకులకు విజ్ఞాపన చేశామని ఆయన అన్నారు.

### లిబియాలో అమెరికా సైనిక స్థావరాలు

#### తొలగించవలసిందిగా ప్రధాని విజ్ఞప్తి

ట్రిపోలి, మార్చి 10—లిబియాలో తమ సైనికస్థావరాలు తొలగింపును గురించి సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా అమెరికా బ్రిటిష్ ప్రభుత్వాలను లిబియన్ ప్రభుత్వం కోరింది.

ఈ విషయాన్ని నిన్న సాయంత్రం లిబియన్ పార్లమెంట్‌లో ప్రధాని మహమ్మద్ మాదనల్ వెల్లడించారు.

### గత నవంబర్‌లో జరిగిన విమాన ప్రమాదాలు

#### రాజ్యసభలో శ్రీ చావన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 10—గత నవంబర్ నెలలో సరిహద్దు ప్రాంతాలలో ఏడు విమాన ప్రమాదాలు జరిగాయని, వీటిలో 39 మంది సైనికాధికారులు చనిపోవడమో, లేక కన్పించకుండా పోవడమో జరిగినవని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఫిబ్రవరి 17వ తేదీన తప్పిపోయిన ఇల్యూషిన్ విమానం కోసం ఇంకా విస్తృతమైన గాలింపు జరుగుతున్నదని, పాకిస్తాన్ భూభాగంలో దిగుతుందేమో తెలిసికొనవలసిందిగా కరాచీని కోరగా, తమ భూభాగంలో ఎక్కడ దాని జాడకన్పించలేదన్న సమాధానం వచ్చిన దని ఆయన తెలియజేశారు.

### కామన్‌వెల్త్ నౌకాదళ విన్యాసాలు

#### రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10—త్వరలో జరగనున్న కామన్‌వెల్త్ సంయుక్త నౌకాదళ విన్యాసాలలో భారత నౌకాదళానికి చెందిన ఏడు నౌకలు, 300 మంది ఆఫీసర్లు, 3,500 మంది నౌకాదళ సభ్యులు పాల్గొంటారని నేడు రాజ్యసభలో శ్రీ అర్జున్ అరోరా అడిగిన ప్రశ్నకు సమాధానంగా రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ తెలియజేశారు.

ఈ విన్యాసాలలో ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, బ్రిటన్‌లు పాల్గొనగలవని, ఇప్పటికి తెలిసిన సమాచారాన్నిబట్టి ఈ విన్యాసాలలో పాకిస్తాన్ పాల్గొనే అవకాశం లేదని రక్షణ మంత్రి చెప్పారు.

## రాష్ట్రంలో చక్కెర అధికోత్పత్తికి ప్రోత్సాహం

### ఏప్రిల్ నుంచి మణుగుకు పావలా చొప్పున సహాయం చేయడానికి కేంద్రం సంసిద్ధత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—

రాబోయే ఏడాది ఏప్రిల్ నుంచి మణుగుకు నాలుగణాల చొప్పున సహాయం అందజేయడంద్వారా చక్కెర ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నే డిక్కడ వెల్లడించారు.

నే డిక్కడ జరిగిన వ్యవసాయరాష్ట్ర అధికారులు, చక్కెర ఫ్యాక్టరీ ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి ఈ ఏడాది చక్కెర ఉత్పత్తి పెంపు దలపుగల అవకాశాలను గురించి చర్చించారు.

ఈ సమావేశానంతరం శ్రీ బలరామరెడ్డి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ, చక్కెర ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కేంద్రం తీసుకొన్న నిర్ణయాన్ని వెల్లడించారు.

ఈ రాష్ట్రంలో భవనంగా 70 వేల టన్నుల చక్కెర ఉత్పత్తి జరగాలని కేంద్రం వాంఛిస్తున్నదని, ఆయన చెప్పారు.

అయితే చక్కెర ఫ్యాక్టరీ ప్రతినిధులు ఇవి అసాధ్యంగా భావిస్తున్నారని, అయినా దీనికిగల అవకాశాలను గురించి పరిశీలించడానికి వారు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

1963-64 లో రెండున్నర లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేయాన్నది లక్ష్యంకాగా ఇంతవరకు సాధించిన ఉత్పత్తి రెండు లక్షల 30 వేలు, రెండు లక్షల 40 వేల టన్నుల మధ్య వుంటుందని ఆయన తెలిపారు.

1964 మార్చి 11 బుధవారం
శ్రీ శోభకృతునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ ద్వాదశి
ద్వాదశి : సా॥ 10_41
శ్రవణం : సా॥ 2_25
వర్జ్యం: సా॥ 6_27 నుంచి 8_04 వరకు

1964 మార్చి 12 గురువారం
శ్రీ శోభకృతునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ త్రయోదశి
త్రయోదశి : సా॥ 10_22
ధనిష్ఠ : సా॥ 2_37
వర్జ్యం: రా॥ 9_41 నుంచి 11_15 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

# ఘోర ప్రమాదం

మొన్న ఆదివారం రాత్రి ఆగ్నేయ రైల్వేలో మద్రాసు–హౌరా ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ప్రమాదం అతి ఘోరమైనది. స్టేషన్‌లో నిలిచివున్న గుడ్సు బండికి గుద్దుకొని ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులతో క్రిక్కిరిసి వున్న మూడవ తరగతి పెట్టె తునాతునకలైపోయింది. దీని ఫలితంగా రెండు ఇంజన్ల ద్రయివర్లతో సహా మొత్తం ఇరవై ఇద్దరు విషాద మరణం చెందడం, 34 గురు గాయపడడం జరిగింది.

అర్ధరాత్రివేళ అంతా నిద్రపోతున్న సమయంలో జరిగిన ఈ ప్రమాదం ఎంత హృదయవిదారకమైనదో ఊహించుకోవచ్చు. అదృష్టవశాత్తు మిగతా పెట్టెలకు ప్రమాదం జరగకపోవడం, ధ్వంసమైన పెట్టెలో కూడా చాలా మంది గాయపడి స్వల్పంగా ప్రాణాలతో బయటపడడం సంతోషించవలసిన విషయమే.

లెవెల్ క్రాసింగ్ ప్రమాదాల సంఖ్య కొంత హెచ్చుతున్నప్పటికి పెద్ద పెద్ద రైలు ప్రమాదాలు ఇటీవల తగ్గుముఖం పట్టినందుకు సంతృప్తి పడుతున్న తరుణంలో మొన్నటి ప్రమాదం జరిగింది. 1962–63 లో రైల్వే అధికారులు గైకొన్న జాగ్రత్త చర్యల ఫలితంగా ప్రమాదాల సంఖ్య తగ్గినట్టు కుంజ్రూ కమిటీ కూడా అభిప్రాయపడింది. ఈ కమిటీ నివేదిక పార్లమెంటుకు సమర్పించబడి వెల రోజులైనా తిరగకుండా తిరిగి ఈ ఘోర ప్రమాదం జరగడం ఎంతైనా శోచనీయం.

రైలు ప్రమాదాలకు ప్రధాన కారణం రైల్వే సిబ్బంది అజాగ్రత్త, అసమర్థత అని కుంజ్రూ కమిటీ తన నివేదికలో వెల్లడించింది. మొన్న జరిగిన ప్రమాదానికి కూడా ఇదే కారణమేమో తెలియదు. స్టేషను వద్ద నిలిచివున్న గుడ్సు బండికి ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి గుద్దుకొనడానికి సిగ్నలింగ్ లోపమో, మరొకటో, మొత్తంపై సిబ్బంది జాగ్రత్త వహించవలసిన లోపమే కారణమై వుండవచ్చునని ఊహించడానికి వీలున్నది.

రైల్వే ప్రమాదాలను గురించి క్షుణ్ణంగా పరిశీలించిన కుంజ్రూ కమిటీ వాటి నివారణకు కొన్ని ముఖ్య సూచనలు చేసింది. సంవత్సరం పొడుగున, ప్రతి రోజు ప్రతిగంట ప్రతినిమిషం వెయ్యి కళ్ళతో, వెయ్యి చేతులతో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించవలసిన రైల్వేల వంటి ప్రధాన శాఖలో సిబ్బంది కొదవగా వుండడాన్ని ఆ కమిటీ పేర్కొంది. తగినంత సిబ్బందిని సమకూర్చడం, ఉద్యోగులకు తగిన శిక్షణ నివ్వడం, తరుచుగా రిఫ్రెషర్ కోర్సులను ఏర్పాటు చేయడం, సూపర్వైజర్లకు కూడా ఒక కేంద్ర శిక్షణ సంస్థను నెలకొల్పడం ముఖ్యావసరాలని అది పేర్కొన్నది. దాని సూచనలలో పెక్కింటిని రైల్వేబోర్డు ఆమోదించింది. అంతేగాక, కమిటీ సూచించిన విధంగా, సాంకేతిక నిపుణుడైన ఒక సీనియర్ అధికారి ఆధ్వర్యాన "సేఫ్టీ కమిషన్"ను ఏర్పాటు చేయడానికి కూడా రైల్వే బోర్డు అంగీకరించింది. ఈ సూచనలను అది సాధ్యమైనంత త్వరలో అమలు చేయడం ఎంత అవసరమో వేరే చెప్ప నక్కరలేదు.

రైల్వే సిబ్బందిలో ప్రస్తుతం ప్రమోషన్లు జరుగుతున్న తీరుపట్ల కూడా కుంజ్రూ కమిటీ అసంతృప్తిని ప్రకటించింది. కమిటీ పేర్కొన్న లోపాలను తొలగించి, సూపర్వైజరీ ఉద్యోగాలకు అర్హులు, సమర్థులు అయిన వారిని మాత్రమే ప్రమోట్ చేయడం జరిగితే భద్రతకు సంబంధించినంత వరకైనా పరిస్థితి కొంత మెరుగుపడగల అవకాశం వుంది.

ఈలోగా మొన్నటి ప్రమాదాన్ని గురించి రైల్వే శాఖ సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. ప్రమాదం జరగడానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించడం వంటి చర్యలు గైకొని, దర్యాప్తులో బయటపడే లోపాలు తిరిగి జరగకుండా ముందు జాగ్రత్తలు గైకొనాలి. ప్రమాదానికి లోనైన మూడవ తరగతి పెట్టె నల్గురైదు మందికే ఉద్దేశించినదైనా దాదాపు నూరు మంది అందులో ప్రయాణం చేయడం మన రైల్వేల దుస్థితి కొంతకాలానికైనా తీరుతుందని సంతృప్తి పడవలసిన విషయమే.

# ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలలో అవినీతి

## నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకొనాలని అసెంబ్లీలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10 — రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలలో అవినీతి పెచ్చరిల్లి పోయినదని, ఈ ప్రమాదాన్ని రూపుమాపడానికి తీవ్రమైన చర్యలు తీసుకొనాలని నిన్న అసెంబ్లీలో పలువురు సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల పద్దులపై నిన్న అసెంబ్లీలో చర్చ జరిగిన సందర్భంలో సభ్యులు పైవిధంగా చెప్పారు.

అనేక పథకాలకు అంచనాలను రూపొందించి, పరిశీలన పూర్తి చేసినప్పటికి వాటిని ఇంతవరకు మంజూరు చేయలేదని, అందుచేత స్థానికంగా వున్న చిన్న పథకాలను మంజూరు చేసే అధికారాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు అప్పగించాలని సభ్యులు సూచించారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (కాంగ్రెసు) మాట్లాడుతూ, పబ్లిక్ వర్క్సు శాఖ నిర్వహణలోగల రోడ్లు పూర్తి అధ్వాన్న స్థితిలో వున్నాయని, డాక్ బంగాళాల నిర్వహణ సరిగా లేదని ఏర్యాడు చేశారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకం సౌకర్యాలను పలుకుబడిగలవారు మాత్రమే పొందగలుగుతున్నారని ఆరోపించారు.

బంజర్లను సాగుచేయడానికి గ్రామీణ ప్రాంతాల విద్యుదీకరణకు, ఇరిగేషన్ ప్రమోజనాల నిమిత్తం విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధగైకొనాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి. వెంకయ్య కోరారు.

విద్యుచ్ఛక్తి కొరతగా వున్న ప్రాంతాలలో ఈ పథకాలకు ప్రాధాన్య మివ్వాలని శ్రీ సి.కె. నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కొన్ని పథకాలను చేబట్టడానికి, తిరుపతి దేవస్థానం నుంచి, జీవితబీమా సంస్థనుంచి ఋణ సహాయం పొందాలని ఆయన సూచించారు.

ఇటీవల ప్రభుత్వం ప్రకటించినమేరకు విద్యుచ్ఛక్తి శాఖోద్యోగులకు అదనపు కరువు భత్యాన్ని చెల్లించడంలేదని ఆయన చెప్పారు.

# ఎక్స్‌ప్రెస్ డెలివరీ ఉత్తరాలు

## కొత్త కవర్లను ప్రవేశపెడుతున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 10—ఎక్స్‌ప్రెస్ డెలివరీ ఉత్తరాల కోసం ప్రత్యేకంగా 23 నయాపైసల స్టాంపుగల గులాబీ రంగు కవర్లను త్వరలో ప్రవేశపెట్టనున్నారని తంతి తపాలా శాఖ ఉపమంత్రి శ్రీ బి. భగవతి నిన్న రాజ్యసభలో శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్‌కు తెలియజేశారు.

# మైసూర్ ప్రభుత్వం యంత్రాంగంలో లోపాలు

## రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యుల ఆరోపణ

బెంగుళూరు, మార్చి 10—రాష్ట్ర బడ్జెట్‌పై నాలుగవ రోజు చర్చ సందర్భంలో నిన్న మైసూర్ అసెంబ్లీలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వం పరిపాలనలో కొన్ని లోపాలు గలవని దాహటంగా విమర్శించారు.

1962 జనరల్ ఎన్నికలకు ముందు జెట్టి మంత్రి వర్గం సభ్యుడు శ్రీ అన్నారావు గణముఖి ప్రసంగిస్తూ, పార్వతి లోయ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంలో కంట్రాక్టర్ల రాజ్యం కలదా అని తాను ఆశ్చర్యపడుతున్నానని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణపై ప్రభుత్వం గత వారంలో సమర్పించిన శ్వేతపత్రం ప్రజలలో అనుమానాలను తొలగించలేకపోయిందని ఆయన అన్నారు.

ప్రభుత్వంపై పెక్కుఆరోపణలు కలవని. అయితే శ్వేతపత్రంలో ఆ విమర్శలను సరిగా ఖండించ లేకపోయారని, అనుమానాలను తొలగించలేకపోయారని ఆయన చెప్పారు.

తమను "దోచుకొనడానికి" ప్రభుత్వం, కంట్రాక్టర్లు చేతులు కలిపారని ప్రజలు భావించవచ్చునని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఒక ధర్మసంస్థ కాదని, అది ప్రజల ధనాన్ని ఖర్చు చేస్తున్నదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి, సొమ్మును జాగ్రత్తగా ఖర్చుచేయాలనికూడా ఆయన చెప్పారు.

# పుదుచ్చేరి మంత్రులపై అవిశ్వాస తీర్మానం

పుదుచ్చేరి, మార్చి 10— పుదుచ్చేరి అసెంబ్లీలో నిన్న ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. నుప్పయ్య మంత్రులపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ప్రజాస్వామ్య విరుద్ధమైన వ్యవస్థలో తమ అధికారాలను మంత్రులు దుర్వినియోగం చేశారని తీర్మానం ఆరోపించింది.

ఈ తీర్మానాన్ని స్పీకర్ చదివి వినిపించి, మార్చి 18 వ తేదీన చర్చ జరపడానికి నిశ్చయించినట్టు ప్రకటించారు.

# సరిహద్దుల పొడవున చైనా సైనిక సన్నాహాలు

## 1962 లో కంటే పెద్దయెత్తున సాగుతున్నట్టు రాజ్యసభలో శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10—

చైనా - ఇండియా సరిహద్దు పొడవునా చైనా సైనిక సన్నాహాలు 1962 లో కంటే "భారీ ఎత్తున" జరుగుతున్నవని ఇది ఇండియాకు ప్రమాదకరంగా రూపొందినదని రక్షణ మంత్రి శ్రీ చావన్ నేడు రాజ్యసభలో అన్నారు.

శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ అడిగిన ప్రశ్నకు శ్రీ చావన్ సమాధానమిస్తూ మన సరిహద్దులపొడవునా, పెకింగ్ ఆక్రమిత ప్రాంతాలలోను చైనిక సమాయత్తం హెచ్చుగా జరుగుతున్నప్పటికి, అసాధారణమైన కందకాల త్రవ్వకం సంఘటనలు మన దృష్టికి రాలేదని అన్నారు.

అయితే చైనీయుల సాధారణ కార్యకలాపాలను గురించి రక్షణ మంత్రి భావమేమిటని ప్రశ్నించగా, సాధారణంగా చైనీయులు సైనిక సన్నాహాలను చేస్తున్నారని శ్రీ చావన్ జవాబిచ్చారు.

ఇది వరకటి కంటే యిప్పుడు చైనా సైనిక సన్నాహాలు భారీఎత్తున జరగడం లేదా అని శ్రీ వాజ్‌పాయ్ అడగగా భారీఎత్తునే జరుగుతున్నదని, ఇది ఇండియాకు ఒక ప్రమాదంగా పరిణమించినదని ఆయన అన్నారు.

# రైల్వే బడ్జెట్టుకు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 10— ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేల నిర్వహణకు ప్రభుత్వ నిధినుంచి 1334.4597 కోట్ల రూపాయలను కేటాయించడానికి ఉద్దేశించిన అప్రోప్రియేషన్ బిల్లును రాజ్యసభ నిన్న ఎట్టిమార్పులు లేకుండా త్రిప్పి పంపడంతో 1964–65 రైల్వే బడ్జెట్టును పార్లమెంటు ఆమోదించినట్టయింది. లోకసభ ఈ బిల్లును ఇదివరకే ఆమోదించింది.

కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ రైల్వేబోర్డు సభ్యులకు హెచ్చు వేతనాలను ఇవ్వడంద్వారా సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణను ఖండించారు.

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలోనివారు మలలో విదేశీయుల ఈక్విటీ పెట్టుబడులను అనుమతించడంలో ప్రభుత్వ విధానంలో ఎట్టి మార్పు రాలేదని అన్నారు.

అట్టి పెట్టుబడులు 1956 పారిశ్రామిక విధాన తీర్మానానికి అనుగుణంగానే వుండగలవని శ్రీ కృష్ణమాచారి స్పష్టం చేశారు.

ప్రస్తుత విధానాన్ని అనుసరించి ప్రభుత్వ రంగంలో వున్న పెక్కు పరిశ్రమలలో విదేశాల ఈక్విటీ పెట్టుబడులు కలవని ఆయన వివరించారు. సాంకేతికంగా వాంఛనీయమని పరిగణించి నప్పుడు, సంతృప్తికరమైన షరతులలో విదేశీ పెట్టుబడులను సంతోషంతో స్వీకరించ గలమని ఆయనచెప్పారు. ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టులకు విదేశాల ఈక్విటీ పెట్టుబడులను తక్కువ నిష్పత్తితో మాత్రమే తీసుకొనడం జరుగుతుందని ఆయన అన్నారు.

## "ప్రత్యక్ష, పరోక్ష పన్నులలో తగ్గింపు లేదు"

ప్రత్యక్ష పన్నులలోగాని, పరోక్షపు పన్నులలోగాని ఎట్టి తగ్గింపు వుండబోదని ఆయన అన్నారు.

కిరోసిన్, అగ్గిపెట్టెలువంటి కొన్ని నిత్యజీవితావసర వస్తువులపై ఎక్సయిజ్ సుంకాలను రద్దు చేయాలన్న సూచనలను గురించి శ్రీ కృష్ణమాచారి ప్రస్తావిస్తూ, వాటిని తగ్గించడంవల్ల వినియోగదారుకు ఎట్టి లాభం చేకూరదని, మధ్యదళారి మాత్రమే లాభం పొందగలడని తాను గట్టిగా అభిప్రాయపడుతున్నానని అన్నారు.

## అభివృద్ధి రిబేటు

అభివృద్ధి రిబేట్‌ను గురించి ప్రస్తావిస్తూ, ఇది 1967 వరకు కొనసాగుతుందని అన్నారు. ఆ తర్వాత కూడా అది పూర్తిగా రద్దుకాదని ఆయన చెప్పారు.

అప్పటి పరిస్థితినిబట్టి పరిశ్రమలలో నిర్ణయించిన మొదట, వెనుకల దృష్ట్యా అభివృద్ధి రిబేట్ కొత్త వ్యవస్థను ప్రతిపాదించడం జరుగుతుందని శ్రీ కృష్ణమాచారి వెల్లడించారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో వత్తిడిపడే అభివృద్ధి రిబేట్ రేట్లను ఇప్పుడే ప్రకటించగలమని ప్రభుత్వం ఆశిస్తున్నదని అర్థిక మంత్రి చెప్పారు. ఎక్కువ పెట్టుబడిగల ప్రధాన పరిశ్రమలకు ఈ రిబేట్ అనుకూలంగా వుండగలదని ఆయన అన్నారు.

ప్రభుత్వ గుత్తాధిపత్యానికి స్వస్తి చెప్పాలన్న స్వతంత్ర పార్టీ వాదనను గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వ గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా గోలచేయడం వల్ల ప్రయోజనం వుండబోదని శ్రీ కృష్ణమాచారి స్పష్టం చేశారు.

ఆర్థిక వ్యవస్థ పురోగమించాలన్న సృష్టితో ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో వున్న లోపాలను తొలగించడానికి తన బడ్జెట్టు యత్నించినదని ఆయన ఉద్ఘాటించారు.

ఆర్థిక మంత్రి సమాధానం ముగిసిన తర్వాత బడ్జెట్టు పద్దును లోకసభ స్థూలంగా ఆమోదించింది.

ఆ తర్వాత అప్రోప్రియేషన్ బిల్లును కూడా లోకసభ స్థూలంగా ఆమోదించింది.

# మద్రాసులో భూసంస్కరణలు

## చట్టం చెల్లనేరదని సుప్రీం కోర్టు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 10—మద్రాసు భూసంస్కరణల చట్టం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు నిన్న తీర్పు చెప్పింది.

ఆ చట్టం రాజ్యాంగంలోని 14 వ సూత్రానికి విరుద్ధంగా వున్నదని, అది వివక్షతతో కూడినదని సుప్రీం కోర్టు నిర్ణయించింది.

భూకమతాలకు గరిష్ఠ పరిమితులను నిర్ణయించి నష్టపరిహారం చెల్లించడం ద్వారా మిగులు భూమిని సేకరించడానికి ప్రభుత్వానికి అధికారాన్ని కల్పించడం ఈ చట్టం లక్ష్యం.

శ్రీ ఎ. బి. కృష్ణస్వామినాయుడు మరి కొందరు వ్యక్తులు దాఖలు చేసిన అరు రిట్ పిటిషన్‌లను అంగీకరిస్తూ సుప్రీం కోర్టు తీర్పుచెప్పింది.

# రాజీనామాకు పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం

చండీఘర్, మార్చి 10—పంజాబ్ విధాన సభ స్పీకర్ శ్రీ ప్రభోద్ చంద్ర తన పదవి నుంచి రాజీనామా చేయడానికి అనుమతి నివ్వవలసిందిగా కోరుతూ కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి ఒక లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌తోగల విభేదాలు శ్రీ చంద్ర నిర్ణయానికి కారణమని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# శ్రీ ఎ. కె. గోపాలన్ అరెస్టు

ఎర్నాకులం, మార్చి 10—లోకసభలో కమ్యూనిస్టు ప్రతిపక్షం నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ చూరూలి - కిరిరోడ్ రిజర్వు అడవి ప్రాంతం ఆక్రమించుకొన్న వారిపై పోలీసుల "అమానుష వైఖరి"పట్ల, ఆక్రమణదారులను తొలగించడానికి కేరళ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా మొన్న రాత్రి నుంచి కిరిరోడ్ అడవులోని వరూతాదేవస్థ నిరాహార దీక్ష పూనారు.

శ్రీ గోపాలన్‌ను ఆయనతో పాటు నిరాహార దీక్ష పూనిన మరిఇద్దరు మల్నాడ్ కర్షక సంఘం సభ్యులను రోజుపురూ వద్దకు గొరిపోయినట్టు పోలీసులు వెల్లడించారు.

తరువాత శ్రీ గోపాలన్‌ను తోడుపుళా సబ్ మేజిస్ట్రేటు ముందు హాజరు పరచగా మార్చి 19 వరకు ఆయనను రిమాండ్‌లో వుంచారు.

# శ్రీ దేవరాజ్ చిత్రకళా ప్రదర్శనం

## హైదరాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—శ్రీ డి. దేవరాజ్ అనే స్థానిక చిత్రకారుడు వేసిన వర్ణచిత్రాల ప్రదర్శనను రాష్ట్ర విద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఇక్కడి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ దేవరాజ్ స్థానిక ప్రభుత్వ ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి. ఈ చిత్రకళా ప్రదర్శనాన్ని ఇక్కడి అమెరికన్ సాంస్కృతిక కేంద్రంవారు ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్ జిల్లా సంగీత, నాటక సదస్సు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—హైదరాబాద్ జిల్లా సంగీత, నాటక సదస్సు మొన్న చేవెళ్ళలో జరిగింది. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎమ్. భోజరెడ్డి సదస్సుకు అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులను పంచిపెట్టారు.

సంగీత, నాటక పోటీలలో రొమ్మిది హైస్కూళ్ళకు చెందిన విద్యార్థి బృందాలు పాల్గొన్నవి.

చేవెళ్ళ హైస్కూలు బృందం ప్రదర్శించిన "స్వార్థత్యాగులు" నాటకానికి ప్రథమ బహుమతి లభించింది.

# సీనో-సోవియెట్ విభేదాలు

(1 వ పేజీ తరువాయి)

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈవలసంను ఇప్పుడు నిలిపివేయడం జరిగిందని మావోజెడాంగ్ చెప్పారు.

ఇండియాలో పనిచేస్తున్న పార్లమెంటరీ ప్రజా స్వామ్య వ్యవస్థకు, సోవియెట్ యూనియన్‌లో వ్యవస్థకు గల తేడాలను గురించి ప్రస్తావించగా, సోవియెట్ పార్లమెంటరీ వ్యవస్థనే తాను గట్టిగా బలపరుస్తున్నానని, అయితే ఇండియాలోని పార్లమెంటరీ వ్యవస్థపట్ల తనకు అపారమైన గౌరవం కలదని స్పిరిడినోవ్ చెప్పారు.

సోవియెట్ పార్లమెంట్ సమ్మతి లేకుండా విధించే హక్కును సోవియెట్ రాజ్యాంగంలో కల్పించారని ఆయన తెలియజేశారు.

## సోవియెట్ ప్రతినిధి వర్గానికి ఉపరాష్ట్రపతి విందు

రాజ్యసభ చైర్మన్ డాక్టర్ జాకీర్ హుసేన్, లోకసభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్‌లు నిన్న రాత్రి సోవియెట్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం గౌరవార్థం ఒక విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు విభిన్న పార్టీలకు చెందిన ప్రముఖులు, తూర్పు యూరోపియన్ దేశాల రాయబారులు హాజరైనారు.

సోవియెట్ ప్రతినిధివర్గం ఇండియా పర్యటన ముగిసిన సందర్భంలో ఈ విందును ఏర్పాటు చేశారు.

సోవియెట్ ప్రతినిధి వర్గానికి లోకసభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్ స్వాగతం చెబుతూ, భారత ప్రజలు శాంతిప్రియులని అన్నారు.

సోవియెట్ యూనియన్ ప్రజలపట్ల భారత ప్రజలకు గౌరవాభిమానాలు కలవని హుకుం సింగ్ అన్నారు.

తమ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి ఇండియా కాయకష్టులా కృషి చేస్తున్నదని, సోవియెట్ యూనియన్ అందజేస్తున్న సహాయానికి భారత ప్రజలు కృతజ్ఞులై వుంటారని ఆయన అన్నారు.

ఉభయ దేశాలమధ్య పరస్పర సంబంధాలు పెంపొందించడానికి ఈ ప్రతినిధివర్గం పర్యటన దోహదపడగలదని ఆయన అన్నారు.

## స్పిరిడినోవ్ సమాధానం

సోవియెట్ యూనియన్‌తో మైత్రిని పెంపొందించు కొనాలన్న భావం తమకు సర్వత్రా కానవచ్చిందని స్పిరిడినోవ్ తన సమాధానంలో పేర్కొన్నారు.

ప్రపంచంలో, ముఖ్యంగా ఆగ్నేయాసియాలో శాంతి పరిరక్షణకు దోహదమిస్తున్న ఇండియా ప్రభుత్వం అలీన విధానాన్ని సోవియెట్ యూనియన్ పూర్తిగా అవగాహన చేసుకొన్నదని ఆయన అన్నారు.

ఉభయ దేశాలమధ్య గల సంబంధాలపట్ల సంతృప్తిని వెలిబుచ్చుతూ ప్రధాని కృశ్చెవ్ పంపిన శుభాకాంక్షలను తాను ప్రధాని నెహ్రూకు, రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు అందజేశానని ఆయన అన్నారు.

శాంతియుత సహజీవనం ప్రాతిపదికపై సాంస్కృతిక, శాస్త్రీయ, ఆర్థిక రంగాలలో ఉభయ దేశాలమధ్య సహకారం జయప్రదం కావడానికి రెండుదేశాల రాజకీయ వ్యవస్థలలోగల తారతమ్యం అడ్డంకులుగా వుండబోవని స్పిరిడినోవ్ అన్నారు.

# మద్రాసు–హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదం వివరాలు

కటక్, మార్చి 10— ఖుర్దా వద్ద మొన్న రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో మద్రాసు - హౌరా ఎక్స్‌ప్రెస్ ఇంజన్, ఒక బోగీ పూర్తిగా ధ్వంసమైనవి. గూడ్సు రైలు ఇంజను నాలుగు వ్యాగన్లు కూడా దగ్ధమైనవి.

గూడ్సు రైలు ఇంజన్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజన్ ఒక దానితో నొకటి వెనవేసికొని పోయాయి. గూడ్సు ఇంజన్ ముందు భాగం విచ్ఛిన్నమైంది. దాని లో డ్రైవర్, ఇద్దరు ఫైర్‌మన్‌ల దేహాలు చురుకునకలైపోయాయి.

ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజన్ వెనుక భాగం మొదటి బోగీలోనికి చొచ్చుకొని పోయింది.

బోగీలో అసలు 40 మంది ప్రయాణం చేయవలసివుండగా, అయితే నూరుమందికి పైగా అందులో ప్రయాణం చేస్తున్నారని శ్రీ కె. త్రిపాఠీ అనే టీచరు తెలియజేశారు. ఆయన కూడా అదే పెట్టెలో వస్తూ గాయపడి చికిత్స పొందుతున్నాడు.

సెలవుమీద పెషావరు నుంచి రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి.సి. దత్తా బైక్‌రాడీరోడ్ స్టేషన్‌వద్ద ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం వార్తను తెలుసుకొని ప్రత్యేక ఇంజన్‌లో బయలేరి ప్రమాద ప్రాంతానికి వచ్చి సహాయ కార్యక్రమాలను నిర్వహించారు.

మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లోని ఇంజన్ మొదటి బోగీ తప్ప మిగిలిన బోగీలను నిన్న సమయం పదిగంటలకు హౌరాకు తరలించారు.

ఖుర్దా వద్ద ఒక లైనును దాగుచేసి తర్వాత పూరీ–హౌరా ఎక్స్‌ప్రెస్ ఖర్గపూర్ చేరింది.

మద్రాసు - హౌరా ఎక్స్‌ప్రెస్ రైలు డ్రైవర్ వేగాన్ని కంట్రోల్ చేసి బండిని రివర్సింగ్ లీవర్‌లో పెట్టడానికి ప్రయత్నించినట్టు కన్పించినదని శ్రీ దత్తా తెలియజేశారు. రివర్సింగ్ లీవర్‌లో పెడితే ప్రమాదం అంత హెచ్చుగా వుండదని ఆయన చెప్పారు.

డ్రైవరు తల, మొత్తం [illegible] నలో కన్పిస్తున్నాయి. [illegible] అని తెలియవచ్చింది.

# ప్రపంచ రాజకీయాలు

## సమితిలో పాకిస్తాన్ ఎత్తుగడలకు చుక్కెదురు

కొన్ని సంవత్సరాల క్రితం ప్రధాని నెహ్రూ ఒక సందర్భంలో ఇలా వ్యాఖ్యానించారు: "ప్రభుత్వాన్ని విమర్శించడం ఇండియాలో కొంతమంది తమ వృత్తిగా పెట్టుకొన్నారు."

ఈ దేశంలో వున్న భారతీయులలో కొంతమందితో నేను సంభాషించిన సందర్భాలలోను, భారతీయ పత్రికలను చూస్తుండేవి శ్రీ నెహ్రూ చెప్పిన మాటలు అక్షరాల నిజమని భావించవలసి వస్తుంది.

ముఖ్యంగా నేను ఆశ్చర్య పడుతున్న విషయ మేమిటంటే, ఇటీవల జరిగిన భద్రతా సంఘం సమావేశంలో కాశ్మీర్ సమస్యపై ఇండియాను సమర్థించినవారు లేక విమర్శించినట్టు అనేకమంది ఫిర్యాదులు చేయడం. కాని వాస్తవం మాత్రం అదికాదు. రాజ్యసమితిలో భారత ప్రతినిధివర్గం తమ వాదాన్ని సహేతుకమైన పద్ధతిలో వివరించింది. కాశ్మీర్ విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఇతర దేశాలవారు ఈసారి పూర్వంకంటే చక్కగా అర్థం చేసుకోగలిగారు.

కాని భద్రతా సంఘం సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ ప్రసంగం లేనిపోని ఆరోపణలతో నిండాపూర్వకమైనదిగా వుండడం దురదృష్టకరం. ఈ ప్రసంగం ఆయన బుద్ధి మాంద్యాన్ని ప్రతిబింబించేదిగా వున్నది. పైగా ఆయన, సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ నాయకత్వానగల టోరీ ప్రభుత్వం ఇండియాపట్ల అనుసరిస్తున్న విధానాలను కు. చ. తప్పక ద్యోతకం చేశారు.

వలస దేశంగా వున్న ఇండియా బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి విడిపోయినందుకు, ప్రపంచ ప్రజలచేత కొనియాడబడుతూ, గౌరవ ప్రతిష్ఠలు సంపాదించుకున్నందుకు చేనిపోని ఈర్ష్య, ద్వేషాన్ని బ్రిటిషు ప్రజలలో పురికొల్పాలన్న సంకల్పం హ్యూమ్ ప్రభుత్వానికి వున్నదనడంలో సందేహంలేదు. అని చెప్పడంలో ఆశ్చర్యంలేదు, కాని లేబరు పార్టీ వారికో కూడా ఈ ఔద్యం కలదని చెబితే మరింత ఆశ్చర్యం కలుగుతుందనుకుంటాను.

లేబరు పార్టీకి చెందిన ప్రముఖ పార్లమెంటు సభ్యులలో ఒకరిద్దరు నేను ఇటీవల కాశ్మీర్ సమస్యపై చర్చించినప్పుడు, ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను బట్టి పై విషయాన్ని గ్రహించాను.

ఈసారి ఎన్నికలలో లేబరు పార్టీ ఎలాగ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది నాబట్టి, తనకు కూడా ఏదో పెద్ద పదవి రావడం ధాయమన్న ధాన్ని వెలిబుచ్చుతూ, కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే కోణం చూచి చూస్తూ, దానిపై తన అభిప్రాయాన్ని ఇదమిత్థంగా చెప్పకుండా తప్పించుకుని, లేబరు పార్టీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య పరిష్కారానికి బహుశా రోడ్డెద వచ్చు" అని సానుభూతి వాక్యాలు పలికారు.

కాశ్మీర్ విషయంలో లేబరు పార్టీ తన వైఖరి ఏమిటో ఖచ్చితంగా ప్రకటించాలని లండన్‌లోని భారతీయ జర్నలిస్టులు నిగ్గదీసి అడుగుచున్నందున తాను అసహనంలో వున్నట్టు దోంతరుగుడు వాక్యాల ద్వారా పరోక్షంగా వెల్లడించారు.

తమ పార్టీకి కాశ్మీర్ సమస్య స్వల్పమైనదని, అది నిర్వహించవలసిన కార్యక్రమాలు ఇతరమైనవి చాలా వున్నవని ఈ లేబరు పార్టీ నాయకుడు చెప్పారు.

ఈ నాయకుడు బహుశః లేబరు పార్టీలోని మితవాద పక్షానికి చెందినవాడై వుండాలి. ఈ మితవాద పక్షంలోనే చాలామంది బ్రిటన్ 

# భారతీయ పరిశ్రమలలో విదేశీ పెట్టుబడులు

## ఇతోధికం చేయడానికి బడ్జెట్టులో వీలు కల్పించినందుకు లోకసభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 01—

ఇండియాలో విదేశీ ప్రైవేట్ పెట్టుబడులను హెచ్చించడానికి బడ్జెట్టులో అవకాశం కల్పించినందుకు పలువురు సభ్యులు నిన్న లోకసభలో తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

వ్యవసాయరంగం అభివృద్ధికి ఇతోధిక సౌకర్యాలను కలిగించాలని వారుకోరారు.

స్వాంకుల జాతీయకరణ సమస్యపై విభిన్నాభిప్రాయాలను ప్రకటించి నప్పటికి ధరల పెరుగుదలపట్ల వారు ఆందోళనను వెలిబుచ్చారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి సమర్థవంతమైన చర్యలను తీసికొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ భగవత్ ఝా ఆజాద్ (కాంగ్రెస్-బీహార్) మాట్లాడుతూ, ప్రైవేటు రంగానికి బడ్జెట్టులో హెచ్చు సౌకర్యాలను కల్పించారని తద్వారా ప్రభుత్వరంగాన్ని అణగ ద్రొక్కడానికి బడ్జెట్టు యత్నిస్తున్నదని అన్నారు.

వ్యవసాయరంగం పట్ల సామాన్య మానవుని శ్రేయస్సుపట్ల తగినంత శ్రద్ధ తీసికొనక పోవడం శోచనీయమని ఆయన చెప్పారు.

స్వల్పాదాయ వర్గాలకు సౌకర్యాలను కల్పించినందుకు బడ్జెట్టును అందరూ హర్షిస్తున్నారని శ్రీ కె. సి. పంత్ (కాంగ్రెస్-ఉత్తర ప్రదేశ్) అన్నారు.

డీసెల్ ఆయిల్, ఎరువులు, క్రిమిసంహారక ఔషధాలు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటి ధరలను తగ్గించడానికి చర్యలను తీసికొనాలని ఆయన సూచించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ మాట్లాడుతూ తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చే కాందిశీకుల పునరావాసానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అంతటిని చేయగలమని ఆర్థిక మంత్రి తిరిగి హామీనియ్యాలని కోరారు.

విదేశీ ప్రైవేటు పెట్టుబడిని ఎక్కువ చేయడానికి అవకాశం కల్పించే ప్రతిపాదనను ఆయన విమర్శించారు.

దేశ సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకు చేసే విదేశీ సహాయం మనకు అవసరం లేదని ఆయన చెప్పారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు యూనివర్శిటీలవారు సంప్రదాయానుసారం స్వర్ణపతకాలను బహూకరించడానికి వీలుగా బంగారం కంట్రోల్ ఉత్తరువును సవరించాలని రామచంద్ర మల్లిక్ (కాంగ్రెస్-ఒరిస్సా) అన్నారు.

తక్కువధర వస్తువుల ధరలపై కంట్రోల్‌ను ఎత్తివేయండి. బ్యాంకులను జాతీయం చేయాలని నరేంద్రజీత్ గుప్తా (కాంగ్రెస్-ఢిల్లీ) విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత పరిస్థితిలో విదేశీ పెట్టుబడి విస్తృతం చేసినట్లయితే అవాంఛనీయ పరిణామాలు సంభవించవచ్చునని శ్రీ సి. కె. భట్టాచార్య (కాంగ్రెస్ - పశ్చిమ బెంగాల్) అన్నారు.

నిరుపేదల స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలను తీసికొనలేదని శ్రీ దన్‌సింగ్ (ఇండిపెండెంట్-రాజస్థాన్) విమర్శించారు.

కొంతమంది - కాంగ్రెస్ సభ్యులుకూడా ఈ బడ్జెట్టును సోషలిస్టు బడ్జెట్టు కాదని ఎలా అంటున్నారో తనకు అర్థం కావడంలేదని శ్రీ రామేశ్వర్ తాంతియా (కాంగ్రెస్-రాజస్థాన్) చెప్పారు.

వ్యవసాయాభివృద్ధిపట్ల ప్రభుత్వం ఇతోధిక శ్రద్ధను తీసికొనాలని, కౌలుదార్ల చట్టాలను సత్వరమే అమలుజరపాలని శ్రీ బకర్ అలీ-మీర్జా (కాంగ్రెస్-ఆంధ్ర) విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలను యిచ్చేవరకు ఆహారోత్పత్తి లక్ష్యాన్ని సాధించలేమని శ్రీ పి. డి. కుదుతిరుమల్ (కాంగ్రెస్-మద్రాసు) అన్నారు.

సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీలను మరికొన్ని సౌకర్యాలను కల్పించాలని శ్రీ శివమూర్తిస్వామి (ఇండిపెండెంట్-మైసూరు) కోరారు.

వ్యవసాయ రంగం పట్ల ఆర్థిక మంత్రి చిన్నచూపు చూశారని ప్రొఫెసర్ రంగా పేర్కొన్నారు.

## ఆదాయపు పన్ను బకాయిలు

### 1963 మార్చి ఆఖరున 271.71 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 10-ఆదాయపు పన్నుల అంచనాలను చాలా సందర్భాలలో తక్కువగా వేస్తున్నట్టు 1961-62 ఆడిట్‌లో వెల్లడైన దృష్ట్యా ఈ విషయంపై లోకసభ పబ్లిక్ అకౌంట్సు కమిటీ తన ఆందోళనను వెలిబుచ్చింది.

ఈ కమిటీ నివేదికను శ్రీ మహావీర్‌త్యాగి మొన్న సభ వారికి అందచేశారు. 4921కేసులలో తక్కువగా ఆదాయపుపన్నును అంచనా వేసినట్టు ఈ నివేదిక తెలిపింది.

దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 119 లక్షల రూపాయలు నష్టం వచ్చినట్టు ఇది పేర్కొన్నది.

వీటిలో 176 కేసులలో 79 లక్షల రూపాయల మేరకు తక్కువ మదింపు జరిగినట్టు ఈ కమిటీ వెల్లడించింది.

ఈ పరిస్థితులను ఇలాగే కొనసాగనిస్తే ప్రభుత్వానికి చాలా నష్టం రాగలదని ఇది వివరిస్తు మరింత ఆకర్షణీయమైన వేతనపు స్కేల్సును నిర్ణయించి ఇంకా ఎక్కువ మంది ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసర్లను నియమించాలని ఈ శాఖ చేసిన సూచనను వెంటనే పరిశీలించాలని కోరింది.

ఆదాయపు పన్ను బకాయిలు 1961 మార్చి 31 నాటికి 253.49 కోట్ల రూపాయలు వుండగా 1962 మార్చి 31 నాటికి 287.32 కోట్లకు పెరిగినవని 1963 మార్చి ఆఖరున 271.74 కోట్లకు మాత్రం తగ్గినదని ఇది పేర్కొన్నది.

ఇది సంతృప్తి కరమైన పరిస్థితికాదని ఈ కమిటీ వివరించింది.

## పారిశ్రామిక ఋణాలు, పెట్టుబడుల సంస్థ

### 1963లో రు.24.94 కోట్ల మేరకు అప్పులు ఇచ్చినట్టు వెల్లడి

బొంబాయి, మార్చి. 10— భారత పారిశ్రామిక ఋణాలు, పెట్టుబడుల సంస్థ 1963వ సంవత్సరంలో వివిధ పరిశ్రమలకు ఋణాలు, హామీల రూపంలో 24.94 కోట్ల రూపాయల సహాయాన్ని అందజేసింది.

ఈ సంస్థ నెలకొల్పబడిన గత తొమ్మిది దేండ్లలోను ఇంత పెద్ద మొత్తం సహాయం అందజేయడం ఇదే మొదటిది.

ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. ఎల్. మెహతా నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు ఈ విషయాలను వెల్లడిస్తూ ప్రస్తుత సంవత్సరంలో భారతీయ పరిశ్రమలకు అవసరమైన దేశీయ, విదేశీ కరెన్సీ వనరులు ఈ సంస్థకు తగినంతగా కలవని చెప్పారు.

1963 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు మూడు కోట్ల డాలర్ల ఋణాన్ని ఈ సంస్థకు మంజూరు చేసిందని ఆయన తెలిపారు.

దానితో కలిపి ఇంతవరకు ప్రపంచ బ్యాంకు అందచేసిన సహాయం తొమ్మిది కోట్ల డాలర్లు (48.12 కోట్ల రూపాయలు) అని అన్నారు.

ఈ మొత్తం కాక అమెరికా అంతర్జాతీయ సహాయ సంస్థ 50 లక్షల డాలర్లు మంజూరు చేసిందని ఆయన తెలిపారు.

దీనిలో భారత పారిశ్రామిక ఋణాలు, పెట్టుబడుల సంస్థకు పది కోట్ల డాలర్ల విదేశీ మారకద్రవ్యం లభించిందని ఆయన వివరించారు.

## ప్రత్యేక పోలీసు దళం రద్దు

### జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయం

శ్రీనగర్, మార్చి 10—కాశ్మీర్ ప్రత్యేక పోలీసు దళాన్ని (శాంతి దళం) వెంటనే రద్దు చేయాలని జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయించినట్టు నిన్న ఇక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

1953 అక్టోబర్‌లో స్థాపించబడిన ఈ దళంలో మొత్తం తొమ్మిది వందల మంది వున్నారు. వారిలో పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ హోదాగల 16 మంది ఉన్నతోద్యోగులు కూడా వున్నారు. ఈ దళంలో దేహదారుఢ్యం కలవారందరినీ కొంత శిక్షణ ఇచ్చిన తర్వాత రెగ్యులర్ పోలీసు దళంలోకి చేర్చుకొనగలమని కూడా ప్రభుత్వం తెలియజేసింది.



సైనిక, పౌర ప్రయోజనాలు రెండింటికి వినియోగపడగల విధంగా అమెరికాలో రూపొందించిన ఎ-11 జెట్ విమానం, దీన్ని 70 వేల అడుగుల ఎత్తుకు పైగా గంటకు రెండువేల మైళ్ళకు మించిన వేగంతో ప్రయోగాత్మకంగా నడపడం జరిగిందని ప్రెసిడెంట్ జాన్సన్ ఇటీవల ప్రకటించారు

## యూనివర్శిటీలలో బోధనా భాష

### ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టే దశ ఇంకా రాలేదని శ్రీ చాగ్లా వివరణ

మద్రాసు, మార్చి 10—యూనివర్శిటీలు స్వయం నిర్ణయాధికార సంస్థలని, వాటి వ్యవహారాలలో జోక్యం చేసుకొనడం సముచితం కాదని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా మొన్న ఇక్కడజరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పారు. విద్యావిషయంలో స్వేచ్ఛ లేనిదే యూనివర్శిటీ సంస్థలకు ప్రత్యేక ప్రాధాన్యం వుండదని ఆయన అన్నారు.

యూనివర్శిటీల వ్యవహారాలలో కొంతమంది జోక్యం చేసుకుంటున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పై విధంగా చెప్పారు.

శ్రీ చాగ్లా దక్షిణ ప్రాంతంలోని యూనివర్శిటీల ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు.

యూనివర్శిటీల ఉపాధ్యాయుల అభ్యర్థనపై మద్రాసు యూనివర్శిటీ భవనంలో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

సమావేశానంతరం శ్రీ చాగ్లా పత్రికల వారితో మాట్లాడుతూ బోధనా భాష తన మంత్రిత్వశాఖకు యూనివర్శిటీలకు మధ్యగల సంబంధాలు, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మంజూరుచేసేనిధులు మొదలైన సమస్యలు సమావేశంలో ప్రస్తావించబడినవని చెప్పారు.

అన్నామలై యూనివర్శిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ పత్రికలవారితో మాట్లాడుతూ, విద్యారంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వుండే సంబంధాలు, ప్రభుత్వానికి, యూనివర్శిటీలకు మధ్య వుండే సంబంధాలు, యూనివర్శిటీల స్వయంనిర్ణయాధికార విధానం, విద్యా ప్రమాణాలకు సంబంధించిన సమస్యలపై ఈ సమావేశంలో చర్చించామని చెప్పారు.

యూనివర్శిటీ దశలో ప్రాంతీయ భాషగాని లేక హిందీగాని బోధనా భాషగా చేయగల పరిస్థితి వచ్చే వరకు ఇంగ్లీషు భాషనే కొనసాగించాలని శ్రీ చాగ్లా సూచించారు. పాఠాలను అర్థంచేసుకొనగలిగే విధంగా యూనివర్శిటీలో ప్రవేశించే విద్యార్థికి ఇంగ్లీషులో తగు పరిజ్ఞానం వుండాలని అన్నారు.

ప్రస్తుతం హైస్కూలు దశవరకు మాతృభాషలోనే బోధిస్తున్నందు వల్ల విద్యార్థులు కాలేజీలలో ప్రవేశించినప్పుడు ఆంగ్ల భాషలో జరిగే ప్రసంగాలను అర్థం చేసుకొనలేక పోతున్నారని తెలిపారు.

అందుచేత యూనివర్శిటీలలో ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా ప్రవేశ పెట్టే పరిస్థితి ఇంకా రాలేదన్నారు. పైకారణమే గాక, దేశంలో సమైక్యాన్ని సాధించ వలసిన అవసరాన్ని గూడా గుర్తించాలని ఆయన కోరారు. పాఠ్య గ్రంథాలను తరచుగా మార్చే పద్ధతి సముచితం కాదన్నారు.

భారత దేశమంతటా ఒకే విధమైన ప్రమాణంలో వుండే పాఠ్యగ్రంథాలను ప్రవేశపెట్టడం సముచితమని శ్రీ చాగ్లా వివరించాడు.

కేంద్ర విద్యా పరిశోధన సంస్థ వారు ప్రస్తుతం సైన్సులో ఇంగ్లీషు గ్రంథాలను తయారు చేస్తున్నారని వాటిని వివిధ రాష్ట్రాలకు అందజేస్తున్నారని, వాటిని ఆయా రాష్ట్రాల వారు తమ ప్రాంతీయ భాషలలో అనువదించు కొనవలసి వున్నదని విద్యా మంత్రి పేర్కొన్నారు.

## పిచ్చివానిచే రైల్వే పోలీసు హత్య

### రేణిగుంట స్టేషన్‌లో సంఘటన: 12 మందికి గాయాలు

మద్రాసు, మార్చి 10 —రేణిగుంట రైల్వేస్టేషన్‌లో నిన్న ఉన్మాది అయిన వ్యక్తి పరుగిడుతూ పదమూడుమందిని కత్తితో పొడవగా, వారిలో ఒక రైల్వే పోలీసు కాన్‌స్టేబిల్ మరణించినట్టు దక్షిణ రైల్వే అధికారులు ప్రకటించారు. అనంతరం ఉన్మాద వ్యక్తి కూడా స్వయంగా పొడుచుకున్నాడని, అతని పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని పై ప్రకటనలో తెలియజేశారు.

కత్తిపోట్ల వల్ల గాయపడిన వారిలో మరొక కాన్‌స్టేబిల్, ఒకపోర్టరు, స్వీపరు, తొమ్మిదిమంది ప్రయాణీకులు వున్నారు.

గాయపడిన ప్రయాణీకులలో ఇద్దరు తమ ప్రయాణాన్ని కొనసాగించారు. మిగతా ఏడుగురిని తిరువళ్ళి ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

# "సైప్రస్‌లో పోరాటాన్ని వెంటనే విరమించండి"

## గ్రీక్, టర్కిష్ వర్గాలకు ఉథాంట్ విజ్ఞప్తి

న్యూయార్క్, మార్చి 10—

సైప్రస్‌లో పోరాటాన్ని విరమించవలసిందిగా గ్రీక్, టర్కిష్ వర్గాల నాయకులకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశారు.

సమితి శాంతి పరిరక్షణ దళాన్ని ఏర్పాటు చేయడానికి గట్టి కృషి జరుగుతున్న ఈ తరుణంలో తిరిగి దౌర్జన్య చర్యలు జరగడం విచారకరమని ఆయన తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఇటువంటి సందేశాలనే సైప్రస్ ప్రెసిడెంట్ మకారియోస్‌కు, గ్రీస్, టర్కీ విదేశాంగ మంత్రులకు కూడా పంపారు.

ఈ దౌర్జన్య చర్యలను అపవలసిందిగా వీటిలో చిక్కుకున్న పార్టీలకు విజ్ఞప్తిచేయడం తన కర్తవ్యంగా భావిస్తున్నానని ఉథాంట్ పేర్కొన్నారు.

దేశంలో శాంతి భద్రతలను కాపాడే కర్తవ్యం సైప్రస్ ప్రభుత్వానిది కాగా, అక్కడ దౌర్జన్య కాండకు స్వస్తిచెప్పడానికి సహకరించవలసిన బాధ్యత గ్రీస్, టర్కిష్ వర్గాలపైన కూడా కలదని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

### పశ్చిమ సైప్రస్‌లో భీషణ సంగ్రామం

నికోసియా, మార్చి 10-పశ్చిమ సైప్రస్‌లో పాఫోస్ వద్ద పెద్ద ఎత్తున పోరాటం జరుగుతున్నట్టు నిన్న ఉదయం ఇక్కడకు వార్తలు చేరినవి.

టర్కిష్ జాతీయులు దాడి ప్రారంభించారని, దాన్ని పోలీసులు త్రిప్పికొట్టారని అ వార్తలు తెలియజేస్తున్నవి. శనివారంనాడు జరిగిన పోరాటంలో ఏడుగురు గ్రీక్ సైప్రట్‌లు మరణించారు. మరి పెక్కుమంది గాయపడ్డారు.

నిన్న పగలంతా బ్రిటిష్ సేనలు కాల్పులు జరిపినవని టమాలోని బ్రిటిష్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

పరిస్థితి చాలా తీవ్రంగా వున్నదని పశ్చిమ మండలం కమాండర్ డోనాల్డ్ గ్రీన్ చెప్పారు.

రెండు వర్గాలకు మధ్య జరుగుతున్న కాల్పులవల్ల జనరల్ స్టాని, రాజకీయ సలహాదారు జార్జి హోవార్డ్, పశ్చిమ మండలం బ్రిటిష్ కమాండర్ బ్రిగేడియర్ దోవాల్టు క్రానెలు ఒక పోలీసు స్టేషన్‌లో చిక్కుకుని పోయారని, బయటకు రాలేకపోయారని ఒక ప్రతినిధి చెప్పారు.

నైఋతి నికోసియాలో తాత్కాలికంగా యుద్ధ విరమణ జరిగిందని శాంతిదళం బ్రిటిష్ కమాండర్ జనరల్ మైక్ కార్వర్ నికోసియాలో ప్రకటించారు.

## దక్షిణ వియత్నాం ప్రభుత్వ నాయకులతో మెక్‌నమారా చర్చలు

### జనరల్ ఖాన్‌ను అమెరికా బలపరిచే సూచన

సైగాన్, మార్చి 10—అమెరికా రక్షణ శాఖ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా, కేంద్ర గూఢచారి శాఖ, రక్షణ శాఖ, విదేశాంగ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో కలసి మొన్న ఇక్కడకు వచ్చారు.

దక్షిణ వియత్నాం అధిపతి మేజర్ జనరల్ దుష్వాంగువాన్ మిన్‌ను ప్రధాని మేజర్ జనరల్ గువెన్ ఖానును వారు మూడుసార్లు కలుసుకొని చర్చలు జరిపారు.

అమెరికన్ రాయబార కార్యాలయంలో జరిగిన చర్చలలో లాంగన్ రాష్ట్రంలోని పరిణామాలు ప్రముఖపాత్ర వహించాయి.

లాంగన్ రాష్ట్రంలో జనరల్ ఖాన్ కుట్ర ఫలితంగా వియత్‌కాంగ్ వ్యతిరేక పోరాటం సన్నగిలి పోయింది. వియత్‌కాంగ్ సేనల అణచివేతకు అమెరికా మద్దతు వుంది.

గత రెండు నెలలుగా సైనిక పరిస్థితి క్షీణిస్తున్న మెకాంగ్ డెల్టాలోని దక్షిణ ప్రాంతాలకు సేనలను తరలించడానికి వియత్నాం ప్రభుత్వం పథకాన్ని రూపొందించినదని అభిజ్ఞ వర్గాలవారు తెలియజేశారు.

శ్రీ మెక్‌నమారా సైగాన్ విమానాశ్రయంలో దిగిన వెంటనే చేసిన ప్రసంగంలో జనరల్ ఖాన్‌కు జోహార్లను అర్పించారు. దీనిని బట్టి ఖాన్ ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించగలదన్న విషయం తేటతెల్లమవుతున్నదని పరిశీలకులు అంటున్నారు.

అయితే ప్రజలు ఎక్కువగా తాటస్థ్యం వైపు మొగ్గు చూపడం అమెరికన్ అధికారులకు వియత్నాం ప్రభుత్వాధికారులకు ఆందోళన కలిగిస్తున్నది.

దేశాన్ని తాటస్థ్యం చేసే కమ్యూనిస్టుల పథకానికి ప్రెంచి ఏజెంట్ల మద్దతువున్నదని ప్రభుత్వం వాదిస్తున్నది.

నిన్న సైగాన్ విమానాశ్రయంలో జరిగిన సభలో శ్రీమెక్‌నమారా ప్రసంగిస్తూ, వియత్‌కాంగ్ గెరిల్లాలను ప్రతిఘటించడానికి అమెరికా వియత్నామ్‌కు అవసరమయిన సహాయం చేస్తున్నదని చెప్పారు.

## దక్షిణ వియత్నాంకు అమెరికా సహాయం

### ఎట్టి షరతులు లేకుండా కొనసాగగలదట

సైగాన్, మార్చి 10 — దక్షిణ వియత్నాంకు అమెరికా ఇకమంచి ఎట్టి పరిమితులు షరతులు లేకుండా సహాయం అందజేస్తుందని అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మక్‌నమారా స్పష్టంచేసినట్టు ప్రభుత్వ ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

వియత్నాం నాయకులకు, మక్‌నమారాకు మధ్య జరిగిన సంభాషణలలో అంగీకారం కుదిరిన మూడు అంశాలలో ఇది ఒకటని ఆయన చెప్పారు.

తమ ప్రభుత్వ కార్యక్రమాలను మక్‌నమారా ప్రతినిధివర్గంపూర్తిగా బలపరచిందని ఆయన చెప్పారు.

## ఇండియాకు హంగరీ సహాయం

వియన్నా, మార్చి 10—ఒక్కొక్కటి 45 టన్నుల బరువుగల 25 రైలువంతెనలను ఇండియాకు హంగరీ సప్లయి చేస్తున్నట్టు హంగరీ వార్తా సంస్థ ఎం. టి. ఐ. నిన్న పేర్కొన్నది.

ఈ వంతెనలలో ఉక్కు విభాగాలను విడదీసుకొనవచ్చు.

## మిథోరాఫులీ రైల్వేస్టేషన్ వద్ద కొట్లాట

### 32 మంది గాయపడినట్టు ముఖ్యమంత్రి శ్రీ సేన్ ప్రకటన

కలకత్తా, మార్చి 10—కలకత్తాకు 18 మైళ్ళ దూరంలో వున్న మిథోరాఫులీ స్టేషన్ వద్ద నిన్న ఉదయం రైలు ప్రయాణీకుల మధ్య జరిగిన కొట్లాటలో 32 మంది గాయపడినారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అసెంబ్లీలో తెలియజేశారు.

స్టేషన్‌లో గుమిగూడిన అదుపేల మంది ప్రజలను చెల్లా చెదురు చేయడానికి పోలీసులు అడుసార్లు భాష్పవాయువును ప్రయోగించారని, 36మందిని అరెస్టుచేశారని ఆయన చెప్పారు.

ప్రతిపక్షం విజ్ఞప్తిని పురస్కరించుకొని మిథోరాఫులీ సంఘటనపై శ్రీ సేన్ ఒక ప్రకటనచేస్తూ, నాలుగున్నర గంటలపాటు రైళ్ళ రాకపోకలు నిలిచి పోయినవని, ఆ తర్వాత పరిస్థితి కుదుటపడినదని అన్నారు.

70 మంది పురుషులు మరి కొంతమంది స్త్రీలు గల ఒక పెండ్లి బృందం పెండ్లి కుమారునితో సహా రెండు రిజర్వు బోగీలలో సాహెబ్‌గంజ్ నుంచి హౌరా వస్తున్నారని, వారిలో ఒకరివద్ద తుపాకీ వున్నదని ఆయన చెప్పారు.

రైలు మిథోరాఫులీ స్టేషన్ వద్దకు రాగానే కొంతమంది ప్రయాణీకులు రిజర్వు బోగీలలోనికి ప్రవేశించబోయారని, దానితో లోనివారికి, బయటవారికి వాదోపవాదాలు జరిగాయని పెండ్లి బృందంలోని వ్యక్తి తన తుపాకీని ప్రేల్చారని, తత్ఫలితంగా ప్లాట్‌ఫారం మీద వున్న ఒకనికి గాయాలు తగిలాయని ఆయన అన్నారు.

కాల్పులు జరగడంతో ప్లాట్‌ఫారం మీద వున్న ప్రయాణీకులు అందరూ రైలును చుట్టుముట్టి పెండ్లి బృందాన్ని హింసించడం ప్రారంభించారని, రైల్వే పోలీసులు జోక్యం చేసుకొన్నారు కాని, వారిసంఖ్య ప్రయాణీకుల సంఖ్యకంటే చాలా తక్కువగా వున్నదని ఆయన చెప్పారు.

సౌరంపూర్‌లోని సబ్-డివిజనల్ పోలీసు ఆఫీసర్ పోలీసు బలంతో సంఘటనా ప్రాంతానికి తరలివచ్చి పెండ్లి బృందాన్ని కాపాడారని ఈ సందర్భంలో ప్లాట్‌ఫారం మీది ప్రయాణీకుల రాళ్ళ వర్షం వల్ల ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌తో సహా పదిమంది పోలీసు ఉద్యోగులు గాయపడినారని ఆయన తెలియజేశారు.

ఎన్ని హెచ్చరికలు చేసినా జనం వెళ్ళక పోవడంతో, రాళ్ళవర్షం అధికమవడంతో పోలీసులు భాష్పవాయువును ప్రయోగించి వారిని చెల్లాచెదరు చేశారని ఆయన అన్నారు.

ఈ సందర్భంలోనే 36 మందిని అరెస్టు చేశారని, పెండ్లి బృందంనుంచి తుపాకీని రెండు తూటాలను స్వాధీనం చేసికొన్నారని ఆయన చెప్పారు.

పెండ్లి బృందం వున్న రెండు బోగీలు పూర్తిగా ధ్వంసమైనవని ఆయన చెప్పారు.

సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన మార్చి 13 వ తేదీనుంచి 19 వ తేదీ వరకు మద్రాసులో సోవియెట్ చలనచిత్రోత్సవం జరుగుతుంది.

## చైనాతో పాకిస్తాన్ సైనిక ఒప్పందం

### కుదుర్చుకొనే అవకాశం లేకపోలేదని అమెరికన్ ప్రొఫెసర్ ఓటెన్ హెచ్చరిక

న్యూయార్క్, మార్చి 10— చైనా, పాకిస్తాన్‌లు నోటిమాటమాత్రంగా ఒక సైనిక ఒప్పందాన్ని కుదుర్చుకొని వుండవచ్చునని, పెకింగ్‌తో కరాచీ మైత్రి సందర్భంలో దీనికి అవకాశం లేకపోలేదని రావాలో నాలుగు సంవత్సరాలు ఉపాధ్యాయుడుగా పనిచేసిన అమెరికన్ ప్రొఫెసర్ జాన్ ఇ. ఓటెన్ హెచ్చరించారు.

అమెరికన్ లేబర్ కాన్ఫరెన్స్ వారిచే ప్రచురింపబడే కమ్యూనిస్టు వ్యతిరేక ఆంగ్ల వైచార పత్రిక "న్యూ లీడర్"లో ఒక వ్యాసం వ్రాస్తూ అమెరికన్ ప్రొఫెసర్ పై విధంగా హెచ్చరించారు.

"పాకిస్తాన్ వ్యవస్థ వైఖరి" అనే పేరుతో ప్రొఫెసర్ ఓటెన్ ఒక వ్యాసం వ్రాస్తూ కాశ్మీర్ సమస్య పాకిస్తాన్‌కు అనుకూలంగా పరిష్కరించబడినాహుడా ఇండియాపట్ల కరాచీ విద్రోహ వైఖరి కొనసాగుతూనే వుంటుందని చెప్పారు.

సంస్కృతులమధ్య సంఘర్షణ, ఉన్నత స్థాయిలో వున్నవారిపట్ల ద్వేషభావం, ప్రలోభకర వాంఛ దీనికి కారణాలని ఆయన చెప్పారు.

విభజనవల్ల భారత ఉపఖండంలో సమస్య లేవీ పరిష్కరించబడకపోగా కొత్త సమస్యలు ఉత్పన్నమయినవని ఆయన చెప్పారు.

## కంబోడియా తాటస్థ్యానికి హామీ

### ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు ఇండియా హర్షం

న్యూఢిల్లీ, మార్చి 10— కంబోడియా తాటస్థ్యం, ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణపై 1962 లో లావోస్‌లో జరిగిన సమావేశం ప్రాతిపదికగానే మరొక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపట్ల భారత ప్రభుత్వం తన హర్షాన్ని తెలిపింది.

విదేశీ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ నిన్న లోకసభలో శ్రీ పి. బరూహ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ సమావేశం విషయమై భారత ప్రభుత్వానికి లాంఛనప్రాయంగా ఎట్టి ప్రతిపాదన జరగలేదని, కాగా ప్రిన్స్ సిహనౌక్ మాత్రం ప్రధానితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారని చెప్పారు.

## పారిస్‌లో మొరాకో రాయబారి హత్య

పారిస్, మార్చి 10—పారిస్‌లో మొరాకో కాన్సల్ జనరల్ (రాయబారి) శ్రీ బెన్‌బ్రబిహామి నిన్న అయన కార్యాలయంలో హత్య చేయబడ్డారు.

హత్య చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

## మలేసియా ప్రతిఘటన

### కొనసాగించగలమని డాక్టర్ సుకర్ణో ప్రకటన

జకర్తా, మార్చి 10— మలేసియా ప్రతిఘటన విషయంలో విజయాన్ని సాధించవలసినంటే, సమ దేశానిదే పై చేయిగా వుండాలని ఇండొనేసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్ణో చెప్పినట్టు విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో మొన్న ఇక్కడ తెలియజేశారు.

ఇండొనేసియా రాజకీయ నాయకులు, సైనికాధికారుల సమావేశంలో ప్రెసిడెంట్ సుకర్ణో పైవిధంగా చెప్పారు.

మలేసియాను ప్రతిఘటించ వలసిందిగా తాను లోగడ చేసిన ఉద్బోధను ఈ సమావేశంలో డాక్టర్ సుకర్ణో వివరించినట్టు విదేశాంగ మంత్రి చెప్పారు.

### ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి సూచనలు

మనిలా, మార్చి 10— మలేసియా వివాదంపై తాను చేసిన సూచనలు మలయా, ఇండొనేసియాలు అంగీకరించగలవని ఆశిస్తున్నట్టు ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి శ్రీ సాల్వాడారు లోపెజ్ డాంగ్‌కాక్ చర్చల అనంతరం ఇక్కడకు తిరిగివచ్చిన తర్వాత చెప్పారు.

శ్రీ లోపెజ్ పత్రికాగోష్ఠి జరిపి, తన సూచనను మలేసియా ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్ సూత్రప్రాయంగా అంగీకరించారని, ఇండొనేసియా పరిశీలించడానికి కూడా సమ్మతింపలేదని చెప్పారు.

తన సూచనలను శ్రీ లోపెజ్ క్రింది విధంగా వివరించారు :

1. బోర్నియోలో సైనికదాడుల ఉపసంహరణ, వాటిని ఇరు పక్షాలవారు తమ తమ భూభాగాలకు ఉపసంహరించడం.

2. రాజకీయ పరిష్కారాన్ని సాధించడానికి వెంటనే చర్చలు ప్రారంభించడం.

3. మూడు రాజ్యాల అధినేతలు శిఖరాగ్ర సభ జరపడం.

సైనికదాడులను ఉపసంహరించాలని మలేసియా కోరుతున్నదని, రాజకీయ పరిష్కారం ముందుగా జరగాలని ఇండొనేసియా కోరుతున్నదని. కాగా శిఖరాగ్రసభ జరపాలని ఫిలిప్పీన్స్ సూచిస్తున్నదని శ్రీ లోపెజ్ తెలియజేశారు.

## దక్షిణాఫ్రికా విమోచన సమరం

నైరోబీ, మార్చి 10—దక్షిణాఫ్రికా విమోచన సమరం రానున్న రెండేళ్ళలోనే ప్రారంభం కాగలదని పాన్-ఆఫ్రికనిస్ట్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పాట్రిక్ డంకన్ మొన్న ఇక్కడ అంతర్జాతీయ పత్రికా సంస్థ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

శ్రీ డంకన్ దక్షిణాఫ్రికా మాజీ గవర్నర్ జనరల్ కుమారుడు.

దక్షిణాఫ్రికాపై జరపగల సమరం ఇరవైవ శతాబ్దంలోనే చరిత్రాత్మకమైనది కాగలదని, మొత్తం ప్రపంచం దానిలో పాల్గొన గలదని శ్రీ డంకన్ అన్నారు.


జ్ఞాపకముంచుకోండి ఈ గుర్తు !

Quality Rajesh TEXTILE MILLS LTD. BOMBAY

దాని అర్థము, మీరు కొనుటకు అద్భుతమైన పాప్లిన్లు...

రాజేష్ పాప్లిన్లు

రాజేష్ టెక్స్‌టైల్ మిల్స్ లిమ

# కాశ్మీర్ సమస్యపై తిరిగి భద్రతా సంఘం చర్చ

## పాక్ ప్రయత్నాలకు అమెరికా తోడ్పడితే పెద్ద పొరపాటు కాగలదని ఢిల్లీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 11 —

కాశ్మీర్ సమస్యపై తిరిగి చర్చ కొనసాగించే నిమిత్తం భద్రతా సంఘం సమావేశం ఏర్పాటు చేసే విషయంలో పాకిస్తాన్‌కు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని అమెరికా తోడ్పడినట్టయితే అదిచాలా పొరపాటు కాగలదని భారత ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

పోర్టోరికో లేని కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న అమెరికా విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ టాల్బట్ తనను కలుసుకొన్నప్పుడు ఇండియా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

నే డిక్కడ జరిగిన విదేశాంగ వ్యవహారాల పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో ఈ సంగతి వెల్లడించబడినట్టు చెప్పబడుతున్నది.

ఈ సమావేశానికి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షత వహించారు.

### "బ్రిటన్ వైఖరికి నిరసన తెలపలేదు"

విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు రాజ్య సభలో శ్రీ ఎ. ఎం. తారిక్వి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్యపై చర్చ సందర్భంలో పాకిస్తాన్‌కు అనుకూలంగా బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించిన వైఖరిపట్ల భారత ప్రభుత్వం నిరసన తెలుపలేదని చెప్పారు.

అయితే తాను ఆ విషయం చెందినట్టు మాత్రం బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ ద్వారా భారత ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వానికి సమాచారం అందజేసిందని ఆమె తెలిపారు.

భద్రతాసంఘంలో బ్రిటిష్ ప్రతినిధి ప్రసంగం భారత, ప్రతినిధివర్గం నాయకునికి ఆయన మొదట ఇచ్చిన హామీకి విరుద్ధంగా లేదా? అని శ్రీ తారిక్వి ప్రశ్నించారు.

శ్రీమతి మీనన్ దీనికి సమాధానం చెబుతూ ఈ విషయంలో బ్రిటన్ హామీ ఇచ్చిన విషయం తనకు తెలియదన్నారు.

కాశ్మీర్ సమస్యపై మరొకసారి భద్రతా సంఘం సమావేశం ఏర్పాటు కావాలన్న పాకిస్తాన్ వాదంపై ఇండియా అభిప్రాయం భద్రతా సంఘానికి అందజేయడం జరిగిందా? అని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

ప్రధాని నెహ్రూ దీనిపై జోక్యం చేసుకొంటూ మన ఉద్దేశం భద్రతాసంఘానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు.



స్కాండినేవియన్ దేశాల రాఫీ, తేయాకు పరిశ్రమల ప్రతినిధులు శ్రీయుతులు ఇ. కాంప్‌బ్రూచెన్, ఎ. ఫైతాగ్‌లు ఈ నెల ఆరవ తేదీన ఇండియా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షాను కలుసుకున్నప్పటి చిత్రం

## "ప్రతిపక్షాల దుష్ప్రచారానికి లోనుకాకండి"

### కార్మికులకు కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి హెచ్చరిక

మొరాదాబాద్, మార్చి 9—కొన్ని ప్రతిపక్షాలు పాగిస్తున్న విద్రోహ కార్యకలాపాలు, దుష్ప్రచారంపట్ల కార్మికులు జాగ్రత్తగా వుండాలని పోర్టోరికో లేని కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న హెచ్చరించారు.

ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుత క్లిష్టపరిస్థితిని అవకాశంగా తీసుకొని దేశంలోని కార్మిక పెట్టుబడిదారీ వర్గాలమధ్య సంబంధాలకు అంతరాయం కలిగించడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు.

ఉత్తర ప్రదేశ్ బి. ఎస్. టి. యు. సి. భారత జాతీయ చక్కెరమిల్లు కార్మికుల సమాఖ్య 15 వ వార్షికోత్సవానికి సాహస్‌పూర్‌లో ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ శాస్త్రి పై విధంగా అన్నారు.

ఈ సమావేశానికి జపాన్, ఫిలిప్పీన్స్, మలయా, సింగపూర్, ఇండోనీసియా, హాంకాంగ్‌లనుంచి కూడా 25 మంది పరిశీలకులు హాజరైనారు.

శ్రీ కాశీనాథ పాండె (ఎం, పి.) సభకు అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టులు శ్రీ చౌ ఎన్-లై మాట్లాడే ధోరణిలోనే ప్రసంగిస్తారని. చైనా - ఇండియాపై దాడి జరిపినపుడు వాడు చౌ తరపున పకాల్తా తీసుకొన్న ధోరణిలో మాట్లాడారని, ఇపుడు ఆత్యయిక పరిస్థితిలో కూడా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నట్టు కనపడుతున్నదని శ్రీ శాస్త్రి ఈ సభలో వివరించారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి వలస వస్తున్న శరణార్థులు ఇండియాకు మరొక పెద్ద సమస్యగా పరిణమించారని, అయినా కమ్యూనిస్టులు ఈ స్థితిలో చేరోసుగా వుండడానికి బదులు మరింత విషమ పరిస్థితి కల్పించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

సరిహద్దులో చైనా ముప్పు వల్ల, కాశ్మీర్‌సమస్య తనకు అనుకూలంగా పరిష్కరింప బడేటట్టు చేసుకొనే ఉద్దేశ్యంతో తన చర్యలద్వారా పాకిస్తాన్ కల్పిస్తున్న చిక్కుల వల్ల భారత దేశానికి చాలా "సున్నితమైన పరిస్థితి" ఏర్పడిందని ఆయన చెప్పారు.

చైనా పాకిస్తాన్‌ల అసంబద్ధమైన మైత్రి మరొక క్లిష్టసమస్యఅని, సియాటో, సెంటో కూటాలలో సభ్యత్వంగల పాకిస్తాన్ పశ్చిమ రాష్ట్రాలు ద్వేషించే చైనాతో చేతులు కలపడం ఆశ్చర్యకరమైన సంఘటన అని ఆయన పలికారు.

ఈ పరిస్థితులలో పొలాలు, ఫ్యాక్టరీలలో సహా అన్ని రంగాలలోని కార్మికులు తమ బాధ్యతను గుర్తించి ఐక్యత, క్రమశిక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలుగకుండా చూడాలని ఆయన కోరారు.

వీదరికాన్ని నిర్మూలించడానికై వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తిని పెంపొందించే నిమిత్తం కార్మిక-పెట్టుబడివర్గాల మధ్య సత్సంబంధాలు నెలకొనేటట్టు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తాము యుద్ధరంగంలో వున్న సైనికులుగా భావించి తమ విధులను సమధికోత్సాహంతో నిర్వహించవలసిందిగా ఆయన కార్మికులను కోరారు.

## మద్రాసు - హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

### 22 మంది మరణించినట్టు అధికార వర్గాల వెల్లడి

కటక్, మార్చి 9— గత రాత్రి 11-30 గంటలకు ఆగ్నేయ రైల్వేలోని దాట్‌పూర్ స్టేషన్‌వద్ద మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్ రైలు ఒక గూడ్సు రైలుతో ఢీకొనడంవల్ల 22మంది మరణించారని, 34 మంది గాయపడ్డారని అధికార వర్గాలద్వారా నే డిక్కడ తెలియవచ్చింది.

అంతకుముందు ఆగ్నేయా రైల్వేడివిజనల్ సూపరింటెండెంట్ శ్రీఎన్, దత్తా నేడు ప్రమాదం జరిగిన స్థలంవద్ద పి. టి. ఐ. విలేకరికి ఈ ప్రమాదంలో 21 మంది మరణించారని, వారిలో ఇంతవరకు ఏడుగురి మృతదేహాలు బయటకు తీయడం జరిగిందని వారిలో నలుగురు రైల్వే సిబ్బంది అని వివరించారు.

ఇంకా కనీసం మరి 12 మృతదేహాలు కనబడ వచ్చునని ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ఇద్దరు వ్యక్తులు అనుమతికి తీసుకొనివెడుతూండగా దారిలో మరణించారని ఆయన తెలిపారు.

నేటి రాత్రికి రైలు పెట్టెలను పూర్తిగా తొలగించి నపుడుగాని ఈ ప్రమాదంలో ఎంత మంది మరణించినదీ ఖచ్చితంగా తెలియదని ఆయన చెప్పారు.

ఈ ప్రమాదంలో గాయపడిన వారిని భద్రక్‌పూర్, ఖరగ్‌పూర్, హౌరా ఆసుపత్రులలో చేర్పించినట్టు ఖర్గపూర్ డివిజన్ మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు.

గాయపడిన వారిలో 12 మందికి ఒక్కొక్కరికి 200 రూపాయి చొప్పున ఆర్థిక సహాయం అందజేసినట్టు ఆయన తెలిపారు.

రైల్వే భద్రతా విభాగం అడిషనల్ కమిషనర్ శ్రీ హెచ్. ఎస్. హార్ట్ రేపు భద్రక్ స్టేషన్‌వద్ద ఈ ప్రమాదంపై దర్యాప్తు జరుపుతారు.

## తణుకులో శ్రీ ఎస్. ఆర్. దాట్ల అరెస్టు

హైదరాబాద్, మార్చి 10 — శ్రీ ఎస్. ఆర్. దాట్లను రక్షణ చట్టం నిబంధనల కింద నిన్న తణుకులో అరెస్టు చేసినట్టు స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

పబ్లిక్ ఎక్కౌంట్సు, కమిటీ అంచనాల సంఘం, ప్రివిలేజ్ కమిటీలకు జరిగే ఎన్నికలకు అభ్యర్థులు దరఖాస్తులు నమోదు చేయడానికి మార్చి 18 ని చివరి తేదీగా నిర్ణయించినట్టు స్పీకర్ ప్రకటించారు.

నామినేషన్‌లను ఉపసంహరించుకొనే చివరి తేదీ 21 గా ప్రకటించారు. ఎన్నికలు 25 వ తేదీన జరుగుతాయి. ఈ మూడు కమిటీల సభ్యులకు ఎన్నికలు జరగాలని తొలుత ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని పురస్కరించుకొని స్పీకర్ పై తేదీలను నిర్ణయించారు.

## సమష్టి సహకార వ్యవసాయం విస్తరణ

### ఉత్పత్తుల పెంపుదలకు అవసరమని శ్రీ అశోకమెహతా విశదీకరణ

న్యూఢిల్లీ, మార్చి 9—

వ్యవసాయోత్పత్తి పెంపుదలకు దేశంలో సమష్టి సహకార వ్యవసాయం విస్తరింప చేయడం అత్యవసరమని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా నే డిక్కడ ప్రకటించారు.

శ్రీ అశోకమెహతా ఇక్కడ భారత వాణిజ్యపరిశ్రమల మండలుల సమాఖ్య సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తిని పెంపొందించడంలో పారిశ్రామిక రంగం కృషి ఇంతవరకు విఫలమైనదని, వ్యవసాయ రంగంమీద వచ్చే ఆదాయంపై పారిశ్రామిక విస్తరణకు అనుమతించరాదని చెప్పారు.

వ్యవసాయ దారు తన ఆదాయాన్ని పెంపొందించుకొనడానికి కొంత అధికంగా సంపాదించుకొనడానికి చేయూత నివ్వాలని, వ్యవసాయదారుడు కొంత అధికంగా సంపాదించుకొనే కృషిలో వాణిజ్యం, పరిశ్రమలు అడ్డువచ్చిన పక్షంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవలసి వుంటుందని ఆయన చెప్పారు.

వ్యవసాయ రంగం రాబడిపై పారిశ్రామికీకరణ సాధించిన పెక్కు దేశాల సంప్రదాయం ఇండియాకు వర్తించదని ఆయన అన్నారు.

భారతదేశంలోని పారిశ్రామిక రంగం తాను సత్వరంగా పురోగమించడానికి, దానితోపాటు వ్యవసాయ రంగంకూడా అభివృద్ధి చెందేటట్టు చూడడానికి తగు వనరులు స్వయంగా సంపాదించు కొనాలని ఆయన చెప్పారు.

సోషలిస్టు లక్ష్యాలను పారిశ్రామికులు వ్యతిరేకించరాదని, అందరికి సమానత్వం సాధించాలన్నదే సోషలిజం లక్ష్యమని ఆయన అన్నారు.

సంఘంలోని ఉన్నత వర్గాలు తమ ఆదాయంలో అధికభాగం పెట్టుబడులకు వినియోగించిన పక్షంలో ఆదాయం పంపిణీ జరగాలన్న ప్రజలకోరిక సన్నగిలగలదని ఆయన సూచించారు.

## భద్రతాసంఘం సభ్యులకు ఇండియా విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, మార్చి 9—పాకిస్తాన్, విజ్ఞప్తిని పురస్కరించుకుని కాశ్మీర్‌సమస్యను గురించి చర్చించడానికి తొందరపడి భద్రతా సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేయరాదని, ఈ సంఘం సభ్యులను ఇండియా కోరింది.

## చలనచిత్ర పరిశ్రమకు ప్రభుత్వం సహాయం

### కాలపరిమితిపెంచగలరనిఆశిస్తున్నట్టు హైదరాబాద్ సభలో శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

### ఇక్కడ ఈ రంగాన్ని అభివృద్ధి పరచడమే తమ చర్యల లక్ష్యమని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 9—

చలనచిత్ర పరిశ్రమకు ఆంధ్ర ప్రభుత్వం అందజేస్తున్న సహాయం రెండు సంవత్సరాల కాలానికే పరిమితం కాక, ఇంకా పొడిగించబడ గలదని తాను ఆశిస్తున్నానని శ్రీ నీలం సంజీవరెడ్డి నే డిక్కడ ఫిలిం పారిశ్రామికులు తమ గౌరవార్థం ఏర్పాటుచేసిన అభినందన సభలో వక్కాణించారు.

(ఈ వార్తను సంగ్రహంగా నిన్ననే ప్రచురించాము. వివరాలను యిక్కడ పొందుపరుస్తున్నాము—ఎడిటర్.)

చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయానికి కృతజ్ఞత తెలిపే నిమిత్తం ఫిలిం పారిశ్రామికులు నే డిక్కడ సారథి స్టూడియోస్‌లో ప్రత్యేకమైన అభినందన సభను ఏర్పాటు చేశారు.

చలనచిత్ర పరిశ్రమ పురోగమనాన్ని ప్రోత్సహించడానికై తీసుకున్న ఈ చర్యకు బాధ్యులైన శ్రీ సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఇతర మంత్రులను ఈ సభలో సన్మానించారు.

శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ హైదరాబాద్‌లో స్టూడియోల నిర్మాణానికి రెండేళ్ళవరకు సహాయం చేయగలమని ప్రభుత్వం ప్రకటించిన, ఈ కొత్త స్టూడియోల నిర్మాణం పూర్తి అయ్యే సరికే రెండేళ్ళు పడుతుందని, అందువల్ల ఈ సహాయం కాల పరిమితిని ఇంకా పొడిగింపవేనే విషయాన్ని గురించి కొత్త ప్రభుత్వం ఆలోచిస్తుందని తాను ఆశిస్తున్నానని అన్నారు.

భాగ్యనగరానికి తెలుగు చలన చిత్ర పారిశ్రామికులను, నటీ నటులను, సాంకేతిక నిపుణులను ఆహ్వానించడం తమపుఅనందదాయకమనిఆయన చెప్పారు.

చలన చిత్ర పరిశ్రమాభివృద్ధికి సహాయం చేసే చర్యను బాగా ఆలోచించిన మీదటనే తీసుకొనడం జరిగిందని ఆయన చెప్పారు.

దేశానికి నడిబొడ్డునవున్న హైదరాబాద్‌లో చలనచిత్ర పరిశ్రమ పురోభివృద్ధి గాంచాలన్నది తమ ఆశయమని ఆయన పేర్కొన్నారు.

ఇక్కడ తెలుగు చిత్రాలేకాక హిందీ చిత్రాలు కూడా తీయాలని, స్టూడియోలను పరిఢవిగా నిర్మించాలని ఆయన సూచించారు.

### శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తాము చేసిన అల్పసహాయానికి ఇంత విరివిగా కృతజ్ఞత వెలిబుచ్చడం "ఆంధ్రులు అల్ప సంతోషులనడానికి" నిదర్శనమని పలికారు.

హైదరాబాద్‌లో సాంఘిక, సాంస్కృతిక కార్యకలాపాల విస్తరణను ఈ చర్య తీసుకొనబడినట్టు ఆయన వివరించారు.

ఈ చర్య తీసుకొనడంలో సహకరించిన మంత్రివర్గ సహచరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రీ మహబూబ్‌ఖాన్ సూచన

ఈ సభకు అధ్యక్షత వహించిన అఖిల భారత ఫిలింవాణిజ్యమండలులసమాఖ్య అధ్యక్షులు శ్రీ మహబూబ్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం వసూలు చేసే వినోదపు పన్ను మొత్తం నుంచి కొంత శాతం చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి వినియోగించాలని ప్రభుత్వానికి సూచించారు.

చలన చిత్ర పరిశ్రమ చాల లాభసాటి అయినదని, దీనివల్ల విదేశీ మారకద్రవ్యం కూడా లభిస్తుందని ఆయన చెప్పారు.

స్టూడియోల నిర్మాణానికి ప్రభుత్వం విరివిగా ఋణాలు ఇచ్చి తగు సహాయం చేయాలని, హైదరాబాద్‌లో హిందీ చిత్రాలుకూడా నిర్మించాలని ఆయన సూచించారు.

చలన చిత్ర పరిశ్రమ ప్రగతికి ఆంధ్ర ప్రభుత్వం కృషిని ఆయన అభినందించారు.

ప్రారంభంలో సారథి స్టూడియోస్ అధినేత శ్రీ రామకృష్ణ ప్రసాద్ మంత్రివర్గానికి, శ్రీ సంజీవరెడ్డికి స్వాగతం పలికారు.

తాను 1958 లో హైదరాబాద్‌లో సారథి స్టూడియో నిర్మించానని, యిది ఎంతో బాధ్యతతో కూడుకున్నదని తెలిసినప్పటికే దీని నిర్మాణం పూర్తి చేశానని ఇప్పుడు ప్రభుత్వం పూనుకొని ఇక్కడ స్టూడియోల నిర్మాణానికి సహాయం అందజేస్తున్నందుకు కృతజ్ఞత తెలుపుతున్నానని అన్నారు.

మంచు తలాలాపు రం సౌకర్యాలను వినియోగించుకొని ఇక్కడ చలన చిత్ర పరిశ్రమాభివృద్ధికి తీవ్ర కృషి జరగగలదని, భవిష్యత్తులో ఇక్కడ చలన చిత్ర పరిశ్రమ ప్రగతికి బాటలు వేయగలరని ఆశిస్తున్నానని ఆయన పలికారు.

శ్రీ పి. పుల్లయ్య మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సత్యజిత్ రాయ్‌కి కొంత సహాయాన్ని అందజేసిందని, తరువాత ఆ సహాయం ఆగిపోయిందని అంటూ ఆంధ్ర

(మిగతా 8 వ కాలంలో)

## విద్యుచ్ఛక్తి రేట్ల సవరణ

### అత్యవసరమని అసెంబ్లీలో సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 10—

రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి రేట్లను సవరించాలని పలువురు కాంగ్రెస్ సభ్యులు నేడు అసెంబ్లీలో కోరారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రాలతో పోల్చి చూసినట్టయితే మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రేట్లు చాలా ఎక్కువని, అందువల్ల వాటిని సవరించడానికి ఒక నిపుణుల కమిటీని నియమించాలని సూచించారు.

చిన్న తరగతి నీటి పారుదల కార్యక్రమాలకు హెచ్చు ప్రాధాన్య మివ్వాలని ఆయన చెప్పారు.

శ్రీ కృష్ణంరాజు బహదూర్ (కాంగ్రెస్) ప్రసంగిస్తూ నాగార్జున సాగర్ ప్రాజెక్టును కేంద్రం చేబట్టాలని అన్నారు.

ఏలేరు, పంపా, శారద, రాండవ, వరాహనదులపై పనినిప్రారంభించాలని, ఇచ్ఛాపురం-నెల్లూరు మధ్యగల అరువందల మైళ్ళ రహదారులను బాగు చేయాలని ఆయన చెప్పారు.

విశాఖపురం, చెద్దాపురం, తుని తాలూకాలలోని ఎగువ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయాలని ఆయన కోరారు.

విశాఖపట్నం జిల్లాలో మాజీ-జమీందారీ ప్రాంతంలోని చిన్నతరగతి చెరువుల పట్ల అత్యర్థ్ధ చూపుతున్నారని శ్రీ పందేటి పిచ్చయ్య (కమ్యూనిస్టు) ఫిర్యాదు చేశారు.

ఆ ప్రాంతంలో 40 లక్షల ఎకరాల సాగు దాయకమైన భూమి వున్నప్పటికి రాబడి మాత్రం చాలా తక్కువగా వుంటున్నదని ఆయన చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను గురించి నిర్ణయించడానికి శాసన సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలని ఆయన సూచించారు.

విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించాలని శ్రీ పరకాల శేషావతారం (కాంగ్రెస్) కోరారు.

విద్యుచ్ఛక్తి సప్లయిలో ముందువెనుకలను నిర్ణయించడానికి స్థానిక స్థాయిలలో సలహా సంఘాలను నియమించాలని ఆయన సూచించారు.

నర్సాపురం, ఏలూరులలో ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులను కేటాయించినందుకు ఆయన ప్రభుత్వాన్ని అభినందిస్తూ, నరసాపురాన్ని సభినేటిపల్లిని కలుపుతూ వశిష్ఠపై వంతెనను నిర్మించాలని అభ్యర్థించారు.

పోదంపాడు ప్రాజెక్టును కేంద్రం సాంకేతిక సంబంధమైన అనుమతిని యివ్వనందున శ్రీ ఎ. వాసుదేవరావు (కాంగ్రెస్) నిన్న హడావుడి ప్రకటించారు. కేంద్రం అనుమతి లభించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం దానిపై ఒత్తిడిని తీసికొని రావాలని ఆయన అన్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో బంధ్లు వేసే వంతెనలను నిర్మించాలని. ఇది రైతులకు ఎంతో ప్రయోజనదాయకం కాగలదని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి సరఫరాలను సత్వరమే అమలు జరపడానికి వీలుగా విద్యుచ్ఛక్తి సంస్థ ఋణాలను సేకరించాలని ఆయన సూచించారు.

తుంగభద్ర ఎగువ కాలువనుంచి పూలి వెందల తాలూకాకు నీరు అత్యవయ్యేదీ లేనిదీ తెలియజేయాలని శ్రీసి. బాలిరెడ్డి(యు.డి.ఎఫ్.) అడిగారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టును కేంద్రం చేబట్టాలని ఆయన అన్నారు.

## 1964-65 లో విద్యుచ్ఛక్తి బోర్డు పెట్టుబడి వ్యయం

### 1804.93 లక్షల మేరకు పుండగలదని అంచనా

హైదరాబాద్, మార్చి 9—రాష్ట్ర పబ్లిక్ వర్క్స్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు 1964-65 బడ్జెట్ అంచనాలను ప్రవేశ పెట్టారు.

1964-65 లో విద్యుచ్ఛక్తిబోర్డు రెవిన్యూ ఆదాయం 1257.6 లక్షల రూపాయల మేరకు వుండగలదని ఈ బడ్జెట్‌లో అంచనా చేయబడింది. ఈ బోర్డు 1964-65 బడ్జెట్టులో లోటు గాని, మిగులుగాని వుండదని తెలుస్తున్నది.

1964-65 లో విద్యుచ్ఛక్తిబోర్డు ఆదాయం 1963-64 సంవత్సరం సవరణ అంచనాలకంటె 180.9 లక్షలు రూపాయలు ఎక్కువ వుండగలదని భావించబడింది.

తుంగభద్ర జల విద్యుత్ కేంద్రం రెండవ దశ నెల్లూరు థర్మల్ స్టేషన్‌లవల్ల వచ్చే ఏడాదిలో అదనంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయ్యే కారణంగా ఆదాయం పెరుగగలదని తెలుస్తున్నది.

మూడవ పంచవర్ష ప్రణాళికలో గ్రామీణ విద్యుద్దీకరణకు కేటాయించిన 9.25 కోట్ల రూపాయలు మొత్తం ప్రణాళిక మొదటి రెండేళ్ళలోనే ఖర్చుపెట్టడం జరిగిందని బడ్జెట్టుపై సమర్పించిన ప్రకటనలో తెలియజేయబడింది.

1964-65 లో గ్రామీణ విద్యుద్దీకరణకు నామమాత్రంగా అయిదు లక్షల రూపాయలు మాత్రం కేటాయించారు.

1964-65 లో పెట్టుబడి వ్యయం కింద 1804.93 లక్షల రూపాయలు కేటాయించబడినట్టు ఈ ప్రకటన వివరించింది.

దియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరను మణుగుకు 17.25 రూపాయల నుంచి 19.50 రూపాయల వరకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు మార్చి 10 వ తేదీన మద్రాసు అసెంబ్లీలో ఆహార మంత్రి శ్రీ మద్రాదియార్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## అగ్ని ప్రమాదంలో నలుగురు దుర్మరణం

### బొమందేవపల్లి గ్రామంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—నిజామాబాద్ జిల్లా బొమందేవపల్లి గ్రామంలో గత ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి నలుగురు మరణించారని, మరి ఇద్దరు తీవ్రంగా గాయపడినారని నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

14 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్టు అంచనా. 40 పూరిళ్ళు దగ్ధమైపోయినవి. మరణించిన వారిలో ఒక పురుషుడు, దుగ్గురు స్త్రీలు వున్నారు.

## నలుగురు భారతీయుల అపహరణ

### తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం సైనికుల దుశ్చర్య: భారత ప్రభుత్వం నిరసన

న్యూఢిల్లీ, మార్చి 10 —నలుగురు భారతీయులను తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం సైనికులు పిస్తోలు తొమ్మిదవ చేతిన బలవంతంగా అపహరించుకొని పోయినట్టు ప్రధాని నెహ్రూ నేడు రాజ్య సభలో తెలియజేశారు.

అపహరించబడినవారిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు స్త్రీలు వున్నారు.

శ్రీ టి. యు. దాస్‌గుప్తా ప్రశ్నకు ప్రధాని లిఖితపూర్వక సమాధానమిస్తూ, నలుగురు భారతీయులు త్రిపురలో - సమరేంద్రగంజ్ మధ్యగల కారిగాటులో రాజ్‌నగర్‌కు వెడుతున్నారని చెప్పారు.

ఈ విషయమై త్రిపుర, భారత ప్రభుత్వాలు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన లేఖలు పంపినవని, ఈ సంఘటనపై వివరాలు ఇవ్వవలసిందిగా, అపహరించబడిన భారతీయులను తిరిగి అప్పగించాలని లేఖలలో కోరినట్టు శ్రీ నెహ్రూ తెలియజేశారు. కాగా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వంనుంచి ఇంకా వరకు సమాధానం రాలేదన్నారు.

అపహరించబడిన భారతీయులు పాకిస్తాన్ భూ భాగంలోకి అక్రమంగా ప్రవేశించినట్టు ఆరోపించబడి వారిపై కేసులు పెట్టారని కేసుల విచారణ ముగిసేవరకు వారు ఇండియాకు తిరిగి రావడానికి పాక్ ప్రభుత్వం అంగీకరించడంలేదని ఆయన వివరించారు.

సరిహద్దులలో గస్తీ సైనికదళాన్ని పటిష్ఠం చేస్తున్నారని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

## తెలుగు గ్రంథాల ప్రమాణీకరణ సంఘం: హైదరాబాద్‌లో సమావేశం

హైదరాబాద్, మార్చి 10 —ఆంధ్రప్రదేశ్ తెలుగు పుస్తకాల ప్రమాణీకరణ సంఘం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన మొన్న ఇక్కడి స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో సమావేశమైంది. డాక్టర్ గిడుగు సీతాపతి, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, శ్రీ ఎ. శ్రీనివాసరావు ప్రభృతులు సమావేశానికి హాజరైనారు.

తొలుత తెలుగు సాహిత్యానికి, గ్రంథాలయాలకు గణనీయమైన సేవ చేసిన స్వర్గీయ పిఠాపురం రాజావారికి సమావేశం తన కృతజ్ఞతలు తెలియజేసింది.

గ్రంథాలయాలలో పుంచడానికి ఈ కమిటీవారు పెద్ద గ్రంథాలను ఎన్నిక చేశారు.

ఈ గ్రంథాలను లైబ్రేరియన్ శ్రీ సి. రమణయ్య సమర్పించారు.

## కాశ్మీర్ సమస్య:

# "మనకు సమ్మతం కాని ఎట్టి ప్రతిపాదనలను అంగీకరించబోము"

### —ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 9—

అమెరికా ప్రభుత్వం నుంచి మనకు ఆయుధ సహాయం, ఆర్థిక సహాయం లభిస్తున్నప్పన్న కారణంగా కాశ్మీర్ విషయంలో మనకు సమ్మతం కాని ప్రతిపాదనలను అమోదించే ప్రశ్న లేదని ప్రధాని నెహ్రూ వివరించారు.

కాశ్మీరును విభజించాలని అమెరికా ఒక ప్రతిపాదన చేయనున్నట్టు "లీడర్"పత్రిక పేర్కొంటూ దానిపై ఆ పత్రిక వ్రాసిన సంపాదకీయాన్ని ప్రధాని నెహ్రూ దృష్టికి తెస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ ఒక లేఖ వ్రాశారు.

ఆ లేఖకు సమాధానంగా శ్రీ నెహ్రూ పై విషయం తెలియజేశారు.

ఈ సమాధానాన్ని శ్రీ ఛటర్జీ నేడు విడుదల చేశారు.

శ్రీ నెహ్రూ తన సమాధానంలో "లీడర్" పత్రిక తన సంపాదకీయంలో ఏమి వ్రాసినదో తనకు గుర్తులేదని, అయితే అమెరికా అట్టి ప్రతిపాదనలేవీ చేయలేదని అన్నారు.

కొంతకాలం క్రితం ఇక్కడి అమెరికా రాయబారి మన సెక్రటరీ జనరల్‌తో కాశ్మీర్‌ను గురించి స్పష్టంగా చర్చించారని, అప్పుడు మన వైఖరిని వివరించడం జరిగినదని నెహ్రూ అన్నారు.

ఇంతకు ఇలాంటి ప్రతిపాదన లేవైనా జరిగితే వాటిని మనం పార్లమెంటు ముందుంచగలమని, కాని అసలు అలాటి ప్రతిపాదనలే లేకుండా దానిని గురించి పార్లమెంటులో మనం చర్చించడం సమంజసం కాదని అన్నారు.

అమెరికా ప్రభుత్వం మనకు ఆయుధ, ఆర్థిక సహాయం చేస్తున్నారన్న కారణంగా కాశ్మీర్ విషయంలో మనకు సమ్మతం కాని ఎట్టి ప్రతిపాదనలకు మనం అంగీకరించే ప్రశ్న లేదని నెహ్రూ స్పష్టం చేశారు.

(పదవ కాలం తరువాయి)

ప్రభుత్వం చలనచిత్ర పరిశ్రమకు ప్రకటించిన సహాయం దీర్ఘకాలం కొనసాగుతుందని ఆశిస్తున్నానన్నారు.

ఈ సహాయం అందజేసినందుకు ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు. చలనచిత్ర పరిశ్రమకు మంచి భవిష్యత్తు కలదని ఆయన చెప్పారు.

హైదరాబాద

# పల్లెలుగ బస్తీలు

**నిడదవోలు :** స్థానిక లింగమూర్తి అనువత్రి 19 వ వార్షికోత్సవం ఇటీవల డాక్టర్ వి.సాంబశివరావుఅధ్యక్షతనుజరిగింది. డాక్టర్ ఎం. శ్రీనివాసన్ వార్షికోత్సవ సభకు ప్రారంభోత్సవం చేశారు. అనువత్రి స్థాపకులు డాక్టర్ బి. వి. ఎల్. ఎన్. రాజు స్వాగతం చెప్పారు శ్రీ దేవులపల్లిరామారావు,లింగమూర్తి అనువత్రి ఆవరణలో నిర్మింపబోవు స్పెషల్ వార్డుకు శంకుస్థాపన చేశారు. గదులు కట్టించడానికి విరాళమిచ్చినవారికి డాక్టర్ రాజు తమ కృతజ్ఞతను తెలియజేశారు. శ్రీ గోపరాజు వెంకటానందం అనువత్రిలో జరిగిన చికిత్స విధానాన్ని ప్రశంసిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంలో డాక్టర్ టి. నారాయణరెడ్డి (జిల్లా మెడికల్ ఆఫీసర్) అధ్యక్షతను ప. గో. జిల్లా వైద్యుల సమావేశం జరిగింది. డాక్టర్ ఎం. శ్రీనివాసన్, డాక్టర్ సి. సాంబశివరావు వివిధ చికిత్సలను గురించి ప్రసంగించారు. ఆంధ్రశ్రీ నాయన రంగారావు వ్యాయామ ప్రదర్శన చేశారు.

* * *

ఇంగ్లండులో విద్య నభ్యసించి ఈమధ్యనే తిరిగి వచ్చిన నిడదవోలు వాస్తవ్యులు శ్రీ ఎం. వి. రామకృష్ణారావు రెండవ తేదీన స్థానిక హైస్కూలులో విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ఇంగ్లండులోని విద్యా విధానాన్ని గురించి చెప్పారు. సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ గుత్తి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. వి. వి. అర్. అంజనేయులు (శ్రీ రావుగారిని సభికులను పరిచయం చేశారు. శ్రీ రావు గౌరవార్థం అల్పాహార విందుకూడా జరిగినది

* * *

సుప్రసిద్ధ క్రైస్తవ తత్వవేత్తయైన శ్రీ పాల్ సుధాకర్ మీనన్ "భగవద్గీత-క్రీస్తు" అను విషయముపై ఇటీవల ఇక్కడ అయిదు రోజులుపాటు ఉపన్యాసములిచ్చారు. ఈ అయిదురోజుల సభలకు శ్రీయుతులు చేజేరులు లక్ష్మణరావు, దామెర్ల వెంకట్రావు, ఆర్. ఎమ్ చల్లా, డాక్టర్ జాన్, డాక్టర్ కె రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. ఈ అయిదురోజుల సభలు అనంతరం చిత్రప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవి. సభలు "సువిశేష సహవాసము, నిడదవోలు" వారి ఆధ్వర్యమున జరుపబడినవి.

**వీరవాసరం :** వీరవాసరం వర్తక సంఘం ఆధ్వర్యాన ఇటీవల శ్రీ మురళీకృష్ణ 21 వ వార్షిక మహోత్సవాలు జరుపబడినవి. [illegible] తరంగ కవి [illegible] బహుమతులు గావింపబడినవి, సినిమా నటుడు శ్రీ కస్తూరి శివరావు (నరసాపురం) బృందంచే "బాలనాగమ్మ". "కురుక్షేత్రం", "శ్రీరామాంజనేయ యుద్ధం" నాటకాలు తరువాతలు జరిగాయి.

**[illegible]పూరు :** కృష్ణా జిల్లా దివితాలూకా [illegible]పూరులో ఇటీవల శ్రీ రామాయణ సప్తాహ మహోత్సవములు జరిగాయి. పూడివాడ వాస్తవ్యులు మహర్షి శ్రీ వేంకటదాసు స్వామివారి శిష్యులు శ్రీ పండిత మొవ్వ శ్రీనివాస పెరుమాళ్ళు పండిత వెంకటాచలపతి కలి భట్టారక దాశరథి సూరి (విష్ణుదాసు) గార్లచే శ్రీ రామాయణ మహోపన్యాసములు విశేషార్థములతో ఇవ్వబడినవి. హరికథా కాలక్షేపములలో వేలాది భక్తులు పాల్గొన్నారు. 20 వ తేదీన ఉదయం శ్రీరామ పట్టాభిషేకం జరిగింది. 108 సహస్రనామ పూజలు జరుపబడినవి.

**కాకినాడ :** స్థానిక లేడీస్ రిక్రియేషన్ క్లబ్ వ్యర్థోత్సవాల సందర్భంగా కార్నివాల్, చిత్ర వేషప్రదర్శనలు ఏర్పాటుచేయబడినవి. జిలాపురం బ్లాకుకు చెందిన శ్రీ మహమ్మద్ అబ్దుల్లా "మ్యాజిక్" ప్రదర్శన ప్రేక్షకులను ముగ్ధులను చేసింది.

* * *

తూర్పు గోదావరి జిల్లా ఎన్. జి. ఓ. సంఘం కార్యవర్గం శ్రీ పి. వి. సీతారామయ్య అధ్యక్షతను సమావేశమై, ఇటీవల కరువు భత్యాన్ని పెంచుతూ, ప్రభుత్వం చేసిన ప్రకటనకు, ద్విసభ్య సంఘం నివేదికకు అసంతృప్తి వెలిబుచ్చారు.

* * *

స్థానిక యింజనీరింగ్ కాలేజీలోని ఎన్. సి. సి. ముగింపు ఉత్సవం ప్రిన్సిపాల్ శ్రీ వి. యన్. దామోదరం అధ్యక్షతన ఇటీవల జరిగినది. మేజర్ కామ్సన్, మేజర్ రామారావు ప్రసంగించారు. సెకండ్ లెఫ్టినెంట్ మూర్తి, సీనియర్ అండర్ ఆఫీసర్లు కృష్ణమూర్తి, సత్యనారాయణమూర్తి గార్లు వార్షిక నివేదికలను చదివారు. ఎస్. యు. ఓ. కొండలరావు బెస్ట్ బాట్ గోయింగ్ కేడెట్ గాను. ఎస్ యు. ఓ కృష్ణమూర్తి బెస్ట్ కేడెట్ గాను నిర్ణయింపబడ్డారు.

**ఖమ్మం** స్థానిక ప్రభుత్వం బాలికోన్నత పాఠశాల విద్యార్థి సంరక్షక సంఘ నూతన సంవత్సర కార్యవర్గం ఇటీవల ఈ క్రింది విధంగా ఎన్నుకోబడినట్టు ప్రకటింపబడినది. అధ్యక్షులు శ్రీమతి కమలాబాయి (ప్రాంతీయ బాలికోన్నత పాఠశాల ఇన్స్పెక్ట్రెస్ నికింద్రాబాద్) ఉపాధ్యక్షులు శ్రీ కొలిపాక కిషన్‌రావు కార్యదర్శి శ్రీమతి యం పి యన్ సరస్వతీదేవి (ప్రధానోపాధ్యాయిని, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల) సభ్యులు శ్రీయుతులు హీరాలాల్ మోరియా, సికందర్ మొహినిన్, మాదిరాజు రాంకిషన్ రావు. అసోసియేట్ సభ్యులు శ్రీయుతులు కోడూరు సన్నయ్య, కత్తుల శాంతయ్య, కె. భక్త పట్టాభిరావు, గిరిధాలాల్‌శర్మ, ఆర్ సత్యనారాయణ, శ్రీమతి బుడ్డి కనకరత్నమ్మ.

# భద్రాచలంలో కుంభాభిషేకం

## కళ్యాణ మంటప నిర్మాణం పూర్తి అయిన సందర్భంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, మార్చి 10—సుమారు 3½ లక్షం రూపాయల ఖర్చుతో ఉద్ధరణ సంఘం అధ్వర్యాన శిల్ప నిపుణులచే మూడు సంవత్సరాలుగా నిర్మింపబడుతున్న నూతన కళ్యాణ మంటపం పూర్తిఅయిన సందర్భములో గత మూడవతేదీ నుంచి అయిదవతేదీ వరకు పాంచరాత్రోక్త విధానముగా కుంభాభిషేకం జరిగింది.

శ్రీ మామిరెడ్డి మాధవరావు (దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) వారి సతీమణి యీ కుంభాభిషేకం జరిపించారు.

శ్రీయుతులు గణపతిస్థపతి, అమరవాది వెంకట రామానుజాచార్యులు, పొడిచేటి శఠగోపాచార్యులు, వీర రాఘవాచార్యులు, ఆగమ శాస్త్ర విధానంగా జరిపించారు. ఏప్రిల్ ఆరవ తేదీన యీ కళ్యాణ మంటపానికి డాక్టర్ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు.

అదేరోజున అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తిరుపతి తిరుమల దేవస్థానం సత్రం ప్రారంభోత్సవం జరుపుతారు.

# కోర్కెల సాధనకు దీక్షాయుత ఆందోళన

## గన్నవరం ఎన్. జి.వోల సభలో శ్రీ శ్రీరాములు వివరణ

గన్నవరం, మార్చి 10— గన్నవరం ఎన్. జి. వోల అసోసియేషన్ నాలుగవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం మొన్న మూడవ తేదీన జరిగినది. ఈ సమావేశానికి 400 మంది హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వోల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు మాట్లాడుతూ పే తనాల పునర్వ్యవస్థీకరణ పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు మూడు సంఘాలను నియమించినదని, ఈ సంఘాలన్నీ ఎన్. జి. వోలకు న్యాయం కలుగజేయడంలో పూర్తిగా విఫలమైనవని, పైగా అనేక క్లిష్ట సమస్యలు ఉత్పన్నం కావడానికి దోహదం చేసినవని అన్నారు.

ఈ నెల ఒకటవ తేదీన విజయవాడలో రాష్ట్ర కార్యవర్గం చేసిన తీర్మానం విషయం ఆయన ప్రస్తావించి, ఎన్. జి. వోలు సమైక్యతతో వుండాలని, తమ కోర్కెల సాధనకు దీక్షాయుత ఆందోళన సాగించాలని ఆయన ఉద్బోధించారు.

# జూద మాడినందుకు జరిమానాల విధింపు

## నూజివీడు మేజిస్ట్రేటుచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్ జంక్షన్, మార్చి 10 — క్రిందటి నెల యిచ్చటకు ఏడు మైళ్ళ దూరములో గల కొత్తపల్లి గ్రామములో జూదమాడుతున్న 27 మందిని, వీరవల్లి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. రామారావు, శ్రీ ఎ. సింహాచలం గారలు దాడిజరిపి 202 రూపాయలు వశపరచుకొని నూజివీడు మేజిస్ట్రేటు కోర్టులో కేసు పెట్టారు. గత 27 తేదీన నూజివీడు జుడిషియల్ సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ నరసారెడ్డి 27 మందికి ఒక్కొక్కరికి 20 రూపాయల వంతున జరిమానాలు విధించారు.

# నాగార్జున సారస్వత, సాంస్కృతిక సమితి

విజయపురి, మార్చి 10—నాగార్జున సారస్వత, సాంస్కృతిక సమితి అధ్వర్యాన స్థానిక హైస్కూలులో శ్రీ కె. రామబ్రహ్మం (సూపరింటెండింగు యింజనీరు) అధ్యక్షతన సభ జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ చివుకుల వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి అమెరికా పర్యటన అనుభవాలను వివరించారు.

"కళాప్రియ" నాట్యమండలి వారు" అదర్శాలకు సంకెళ్ళు నాటికను ప్రదర్శించారు. సమితి కార్యదర్శి శ్రీ యస్. జె. నరసింహారావు వందన సమర్పణ గావించారు.

మొదటి రోజున జరిగిన సభకు చీరాల నూలుమిల్లు జనరల్ మేనేజర్ శ్రీ పి. కమలాకరరావు అధ్యక్షత వహించారు. హెడ్ మాష్టర్ శ్రీ బీరక చంచయ్య వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ బీరక నాగయ్య స్వాగతం చెప్పారు. శ్రీ బొడ్డుపల్లి పురుషోత్తం, శ్రీ పైరంగనాయకులు ప్రసంగించారు.

రెండవరోజు సభకు శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. నరసింహారావు ప్రసంగించారు. శ్రీ వై. రంగనాయకులు తన భార్య పేరుతో 500 రూపాయలు విరాళమిస్తూ, తద్వారా వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుమతులు ఇవ్వవలసిందిగా ప్రకటించారు. రెండు రోజులు విద్యార్థి, విద్యార్థినులు నాటిక, నాటకాలు ప్రదర్శించారు. శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ బీరక వెంకట నరసయ్య వందన సమర్పణ చేశారు.

పల్లెర్లమూడిలో మాధ్యమిక పాఠశాలకు పదివేల రూపాయలు విరాళం ప్రకటించిన శ్రీ ఉప్పులపాటి సత్యనారాయణను అభినందించినప్పటి ఫొటో. శాసన సభ్యులు శ్రీ కాకాని, సమితి అధ్యక్షులు శ్రీ దాసరి వెంకటసుబ్బారావు గారలను కూడా చిత్రంలో చూడవచ్చు

# పాలకొల్లులో ప్రయివేట్ పారిశ్రామిక వాటిక

## శ్రీ అల్లూరి బాపినీడుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పాలకొల్లు, మార్చి 10—

పాలకొల్లు ప్రయివేట్ పారిశ్రామిక వాటికకు భగ్గేశ్వరం వద్ద ఏడవ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఎ.) శంకుస్థాపన చేశారు.

పారిశ్రామికవాటిక ప్రోత్సాహక సంఘం అధ్యక్షుడు శ్రీ బంగారు చినసరసింహారావు శ్రీ బాపినీడుగారికి ఖాదీ వస్త్రాలు సమర్పించారు, ఈ ఉత్సవ సభకు శాసనసభ్యుడు శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ బాపినీడు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ సహకార పంచవార ప్యాక్టరీవంటి పెద్ద పరిశ్రమ, నెలకొల్పుకొన్నందుకు పాలకొల్లు ప్రజలను ప్రశంసించారు. పారిశ్రామికవాటిక కూడా క్రమక్రమంగా అభివృద్ధిచెంది పెక్కుమందికి ఉపాధి కల్పించగలదని ఆశాభావం వెలిబుచ్చారు. పలురకాల వస్తువులను ఉత్పత్తి చేసి దేశంలోని ఇతర ప్రాంతాలకేగాక, విదేశాలకు కూడా ఎగుమతి చేయగలదని శ్రీ బాపినీడు ఆశాభావం వెలిబుచ్చారు.

దేశ ఆర్థికాభ్యున్నతికి పరిశ్రమలు నెలకొల్పవలసిన అవసరాన్ని వివరిస్తూ శ్రీయుతులు అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి, పి. వీరాస్వామి (వాణిజ్య, పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్), బి. చిననరసింహారావు, అత్యం కృష్ణమోహన్ గుప్తా, బోళ్ళ వెంకట సుబ్బారావు ప్రసంగించారు.

ప్రభుత్వం సహాయంతో ఈ పారిశ్రామిక వాటిక నెలకొల్పబడుతున్నది, శ్రీ ఎం. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

# విస్సన్నపేట సమితి గ్రామ స్థాయీ కార్యకర్తల సంఘం

విస్సన్నపేట, మార్చి 10— విస్సన్నపేట పంచాయతీ సమితి కార్యాలయంలో గ్రామ స్థాయీ కార్యకర్తలు ఇటీవల సమావేశమై జిల్లా స్థాయీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీ మన్నె ప్రసాదరావు (ప్రెసిడెంటు) శ్రీమతి నీరుకొండ విమల (వైస్ ప్రెసిడెంటు) శ్రీ దోకల కనకరాజు (కార్యదర్శి)

తర్వాత శ్రీ మన్నె ప్రసాదరావు అధ్యక్షతన యూనిట్ ప్రథమసమావేశం జరిగింది.

# స్థానిక ప్రజల అవసరాలకు 25 శాతం బియ్యం

## సప్లయి చేయడంలో మిల్లర్లు తోడ్పడాలని శ్రీ కె. రోశయ్య విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 10— ఫిబ్రవరి 28 వ తేదీన హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆహార శాఖ ఉన్నతోద్యోగులకు, రైస్ మిల్ తదితర వర్తక ప్రతినిధులకు మధ్య కుదిరిన అంగీకారం ప్రకారం రైస్ మిల్లర్లు, తదితర ధాన్యం వ్యాపారులు మార్చి ఒకటవ తేదీనుంచి తమ తమ కొనుగోళ్ళలో 25 శాతం బియ్యం స్థానిక ప్రజల నిమిత్తం ఆ యా జిల్లా కలెక్టర్ల సూచనల ప్రకారం రిజైల్ వర్తకులకు క్వింటాల్ అక్కుళ్ళ బియ్యం రు. 54/-లకు అమ్మవలసి వుంటుంది. ఈ ధరపై అదనంగా ఏటాక్సులువిధింపరాదు. ఆ బియ్యాన్ని రిజైల్ వర్తకులు ప్రజలకు కిలోగ్రాము 56 నయాపైసలకు అమ్మాలి. ఆహార ధాన్యాల ధరలను అదుపు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిన ఈ విధానాన్ని వ్యాపారు లందరూ అమలుజరపాలని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంతవరకు మిల్లర్ల కొనుగోళ్ళ నుంచి ప్రభుత్వం పథకం ప్రకారం సేకరిస్తున్న 40 శాతమును మార్చి ఒకటి నుంచి 25 శాతంగా తగ్గించడానికి అంగీకరించి, ఆ మేరకు ప్రభుత్వం ప్రకటనకూడా చేసినదని కనుక మార్చి ఇరవై నుంచి మిల్లర్ల కొనుగోళ్ళలో ప్రొక్యూరుమెంటుకు 25 శాతం, స్థానిక అవసరాలకు 25 శాతం పోను మిగిలిన 50 శాతం మందలంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేసుకొనడానికి ప్రభుత్వం పర్మిట్లు డాలీ చేయడానికి అంగీకరించినది ఆయన తెలిపారు.

కావున ఈ విధానమును ప్రతి వ్యాపారి అర్థం జేసుకొని యు. చ. తప్పకుండా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ విధానమును అమలుపరచకుండా ఉల్లంఘించినవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనక తప్పదని, ప్రజలు కూడా సహింపరని,ఇక పై ప్రతి వ్యాపారి ఈ విధానమును దృష్టిలో నిడికొని తమ కొనుగోళ్ళను చేసుకొనవలసి అవసరమని ఆయన పేర్కొన్నారు.

# వివాహమహోత్సవాలు

విజయవాడ, మార్చి 10 —తూర్పు గోదావరి జిల్లా రాయవరం కాపురస్తులు శ్రీ యడ్లపల్లి వెంకట సత్యనారాయణరావు గారి జ్యేష్ఠ పుత్రుడు చి॥ వెంకటరామారావుకు విజయవాడ కాపురస్తులు డాక్టర్ యం. వెంకయ్య నాయుడుగారి ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి నరోజకు కన్యాదాత స్వగృహంలో వివాహం జరిగినది.

* * *

శ్రీ నంబవరం వరదరావుగారి జ్యేష్ఠ పుత్రుడు చి॥ వెంకటకృష్ణారావుకు విజయవాడ కాపురస్తులు శ్రీ బసవరాజు వెంకట సుబ్బారావు గారి ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి విజయలక్ష్మికి స్థానిక హిందూ హైస్కూలులో వివాహం చేశారు.

ఇటీవల చల్లపల్లిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శనంలో బండిలాగుడులో ప్రథమ బహుమతి పొందిన శ్రీ గుమ్మడి పిచ్చయ్య (యలమర్రు)గారి ఎడ్లజత

# సత్యాగ్రహులకు రక్షణ నిబంధనల వర్తింపు

## న్యాయ విరుద్ధమని శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శ

నర్సాపురం, మార్చి 10—అరసవుభూమి శిస్తు చట్టానికి నిరసనగా శాంతియుతంగా సత్యాగ్రహం చేసే వారికి భారత రక్షణ నిబంధనలు వర్తింపజేయడం పూర్తిగా న్యాయ విరుద్ధమని ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇక్కడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ చట్టం కింద అరెస్టు చేయబడిన వారు ఇండియారక్షణ, భద్రతలలో సంబంధం వున్నవారై వుండాలని ఆయన వివరించారు. స్థానిక ఇబ్బందులకై చేసే ఆందోళనకు ఆ చట్టాన్ని వర్తింపచేయడం తగదని శ్రీ విశ్వనాథం అందులో పేర్కొన్నారు. ఆ చట్టం తప్పుగా వర్తింపచేయబడుచున్నందుకు నిరసన వ్యక్తం చేయనలసిందిగా ఆయన న్యాయవాదుల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో దానిని అనుమతి మరికొన్ని సందర్భాలలో కూడా అది దుర్వినియోగ పడుతుందని అన్నారు. ప్రాథమిక హక్కులకు అవితంగా ప్రమాదం వాటిల్లుతుందని, కావున న్యాయవాదులు జాగరూకులై వుండాలని శ్రీ విశ్వనాథం వివరించారు.

# తాడేపల్లిగూడెంలో 67 మంది సత్యాగ్రహం

తాడేపల్లిగూడెం, మార్చి 10—కేశవరం, జల్లివాకినాడ గ్రామాలకు చెందిన 67 మంది రైతులు నిన్న ఇక్కడ అరసవు భూమిశిస్తు చట్టానికి నిరసనగా సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహం చేసిన వారిలో ప్రముఖ కాంగ్రెస్ వాదులు శ్రీ కరిదిండి గంగరాజు, శ్రీ భూపతిరాజు వెంకటసుబ్బరాజు గారలు కూడా కలరు.

సత్యాగ్రహం ప్రశాంతంగా జరిగింది.

అరసవు భూమిశిస్తు చట్టానికి నిరసనగా ఏకవ తేదీన ఇక్కడ దుంపలపర్రు, ఉంగుటూరు గ్రామాలకు చెందిన 93 మంది రైతులు సత్యాగ్రహం చేశారు. వారు స్థానికి తహశీల్దారుకు వినతి పత్రం సమర్పించారు.

అఖిలపక్ష కార్యవర్గ సంఘం అధ్యక్షులు శ్రీ టి. విశ్వనాథం కూడా హాజరయ్యారు.

సత్యాగ్రహులు ఉద్యోగులను కలుసుకొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చడానికి అనుమతించాలని ఆయన కోరారు. తాలూకా ఆఫీసు ముఖద్వారం వద్ద సత్యాగ్రహులు లోనికి ప్రవేశించకుండా పోలీసులు నిరోధించారు. అరెస్టులు ఏమీ జరగలేదు.

# భద్రాచలం బ్లాక్‌లో పంచాయతీ ఎన్నికలు

## ఏకగ్రీవంగా జరిపించడానికి సన్నాహాలు

భద్రాచలం, మార్చి 10—భద్రాచలం గిరిజన బ్లాకుకుచెందిన 40 గ్రామాలలో 82 మంది ప్రతినిధులు ఇటీవల ఇక్కడ శ్రీ టి. లక్ష్మణరావు అధ్యక్షతన సమావేశమై పంచాయతీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని తీర్మానించారు.

ఈ సమావేశానికి వచ్చిన వారిలో 47 మంది ప్రస్తుతం పంచాయతీ సభ్యులు, ఏడుగురు పంచాయతీ అధ్యక్షులు. ప్రభుత్వం ప్రకటించిన అయిదువేల రూపాయల బహుమతిని పొందడానికి ఈ విధంగా నిర్ణయం గైకొన్నారు. పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగిన గ్రామాలకు ప్రభుత్వం అయిదువేల రూపాయల బహుమతిని యివ్వడం జరుగుతుందని ప్రకటించారు.

ఈ సందర్భంలో పెద్దలతో కేంద్ర సంఘం యేర్పడినది. పంచాయతీల వారిగా ఉపసంఘాలను నియమిస్తారు.

# నిడదవోలు పంచాయతీ ఎన్నికలు

## మే నెలలో జరుగుతాయట

నిడదవోలు, మార్చి 10—స్థానిక పంచాయతీకి మే నెలలో 13 వ తేదీ నుంచి 15 తేదీలలో ఎన్నికలు పూర్తి కావచ్చునని తెలుస్తున్నది. పంచాయతీలో 17 సీట్లు కలవు. అందులో రెండు స్త్రీలకు ప్రత్యేకింపబడినవి. ఈ ఎన్నికలు జరిగినను పాత సభ్యులు మాత్రం మే నెలాఖరువరకూ పదవిలో వుంటారని తెలుస్తున్నది. క్రొత్తగా ఎన్నిక అయిన సభ్యులు జూన్ ఒకటవ తేదీనుంచి అధికారంలోనికి వచ్చెదరని తెలియచున్నది.

# బొబ్బిలిలో 36 డబ్బాల సారా స్వాధీనం: ఇద్దరి అరెస్టు

బొబ్బిలి, మార్చి 10—స్థానికి మునిసిపల్ చైర్మన్ శ్రీ అరి గంగయ్య, శ్రీ కర్రి బసవపాపయ్య (మున్సిపల్ కౌన్సిలరు)తో కలసి సబ్‌ఇన్‌స్పెక్టరు వారి సిబ్బందిని రీయకొని వెళ్ళి, సారా దుకాణముపై దాడిచేసి 144 గ్యాలన్లు సారాతోయున్న 36 డబ్బాలు పట్టుకొన్నారు.

ఈ సందర్భంలో పోలీసువారు ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ కేసును పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఎస్. ఎస్. ఎం. కోర్టుకు, సారా డబ్బాలుతోసహా స్వాధీన పరిచారు.

# ఆకాశవాణి

## గురువారం, మార్చి 12

(శక 1885 ఫాల్గుణ 22)

### విజయవాడ

(357.1 మీ 840 కి లో సై)

ఉ॥ 6_30 సుప్రభాతం, 6_40 అంగ్లమున వార్తలు, 6_45 భక్తిరంజని. 6_55 సూక్తి ముక్తావళి, 7_00 తెలుగులో వార్తలు, 7_15 చదరంగం 7_30 చెల్లూరి విఠల్‌రావు ; వేణువు, 8_00 అంగ్లమున వార్తలు, 8_15 ప్రాంజలి, 8_30 మంచిరాజు సత్యనారాయణమూర్తి, మ॥ 11_30 రాష్ట్రగానం. 11_40 మాధ్యమిక పాఠశాలలకు, 12_10 వార్తలు_వ్యాఖ్యలు. 12_20 లలిత సంగీతం, 12_30 కార్మికుల కార్యక్రమం, 1_00 మంచిరాజు సత్యనారాయణమూర్తి, 1_30 ఫిల్మ్‌సంగీతం, 1_50 తెలుగులోవార్తలు. సా॥ 6_00 స్థానిక ప్రకటనలు, 6_05 ప్రాంతీయ వార్తలు. 6_15 నేటి విశేషం, 6_20 గ్రామస్థుల కార్యక్రమం : ఒకే కుటుంబం _ నాటిక_ వి. ఎస్. రమాదేవి రచన. 7_00 తెలుగులో వార్తలు. 7_15 గ్రామస్థుల కార్యక్రమం, 7_30 ప్రసంగం, 7_45 రాగం, తానం, పల్లవి, 8_30 ఆకాశవాణి వార్తావాహిని, 8_40 లలిత సంగీతం, 8_55 నేటి విశేషం, 9_00 అంగ్లమున వార్తలు. 9_25 లలిత సంగీతం, 9_30 కవితాగోష్ఠి, 10_00 సంగీత రూపకం నుంచి పాటలు_అజామిళోపాఖ్యానం, 10_15 నవరచన:మహేంద్రవాడదాపన్నశాస్త్రి,10_30 ఆంగ్లంలో వార్తలు, 10_35 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-ఎ

(405.4 మీ 740 కి లో సై)

ఉ॥ 6_30 సుప్రభాతం. 6_40 ఆంగ్లంలో వార్తలు, 6_45 భక్తిరంజని. 6_55 సూక్తి ముక్తావళి, 7_00 తెలుగులో వార్తలు. 7_15 ఈ మానవ పాట : ఎమ్. జె. రావు. 7_30 లలితసంగీతం : విమలా పద్మనాభన్. 7_45 మేక్ లాల్‌సాహెబ్ : నాదస్వరం, 8_00 అంగ్లమున వార్తలు. మ॥ 11_40 మాధ్యమిక పాఠశాలలకు, 12_30 కార్మికుల కార్యక్రమం. 1_30 లలిత సంగీతం : విమలా పద్మనాభన్, 1_50 తెలుగులోవార్తలు. 2_00 హైదరాబాద్ బి వరె. సా॥ స్థానిక ప్రకటనలు, 6_05 ప్రాంతీయ వార్తలు, 6_15 ప్రస్తుతాంశం, 7_00 తెలుగులో వార్తలు, 7_30 హైదరాబాద్ బి వరె, 8_45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుంచి రిలే), 8_30 ఆకాశవాణి వార్తావాహిని అంగ్లం - (ఢిల్లీ నుంచి రిలే), 8_45 పినాయక్‌రావు పట్వర్ధన్, 8_50 పార్లమెంటులో నేడు. 9_00 అంగ్లమున వార్తలు. 9_30 కవితాగోష్ఠి, 10_00 నిఖిల్ బెనర్జీ : సితార్ ; నిఖిల్ ఘోష్ : తబ్లా. 10_30 అంగ్లమున వార్తలు. 10_35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-బి

(83.42 మీ 3595 కి లో సై)

ఉ॥ 6_30 హైదరాబాద్ ఎ వరె. 8_00 హైదరాబాద్ ఎ వరె. మ॥ 11_40 హైదరాబాద్ ఎ వరె, 12_10 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్. 12_30 హైదరాబాద్ ఎ వరె. 1_00 షేక్ లాల్‌సాహెబ్ : నాదస్వరం, 1_30 హైదరాబాద్ ఎ వరె. 2_00 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్. సా॥ 6_00 హైదరాబాద్ ఎ వరె, 6_20 గ్రామస్థుల కార్యక్రమం. 7_00 తెలుగులో వార్తలు, 7_15 గ్రామస్థుల కార్యక్రమం, 8_30 జరుగుతున్న సంఘటనలు : టి. వి. కృష్ణ, 7_45 హైదరాబాద్ ఎ వరె, 8_45 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 8_55 హైదరాబాద్ ఎ వరె, 9_30 హైదరాబాద్ ఎ వరె. 10_35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

### మద్రాస్-ఎ

(416. మీ 720 కి లో సై)

ఉ॥ 6_45 మంగళగానం, 7_05 వాద్య గోష్ఠి, 7_30 ఎ. హరిహర అయ్యర్ : వయొలిన్, 8_00 మధురగీతం. మ॥ 1_00 మహిళామండలి. 1_30 గానమంజరి. 1_50 గీతమంజరి. సా॥ 5_30 వి. కె. కన్నయ్య : నాదస్వరం. 8_15 గీతమంజరి, 8_30 ఆకాశవాణి వార్తావాహిని, 8_40 వాద్య సంగీతం, 9_00 ఎస్, పద్మ: ఎస్. శాంత, 9_30 రాధ, జయలక్ష్మి. 10_30 వాతావరణ సూచన. జన గణ మన ప్రసార సమాప్తి.

### మద్రాస్-బి

(211.3 మీ 1420 కి లో సై)

ఉ॥ 6_40 ఆంగ్లమున వార్తలు, 6_45 మద్రాస్ ఎ వరె. 7_00 తెలుగులో వార్తలు. 7_15 సంగీత మంజరి, 7_30 మద్రాస్ ఎ వరె, 8_00 అంగ్లమునవార్తలు. మ॥ 12_00 కార్మికుల కార్యక్రమం, 1_00 కదంబం. 1_30 అంగ్లంలోవార్తలు, 1_40 గీతమంజరి, 1_50 తెలుగులో వార్తలు. సా॥ 6_00 ఆంగ్లమున వార్తలు. 6_20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 6_35 వి, హరిహర అయ్యర్ ; వయొలిన్, 7_00 తెలుగులో వార్తలు, 7_15 వేణువు, గోటువాద్యం : నిలయవిద్వాంసులు, 7_30 ఎస్. పద్మ; ఎస్. శాంత, 7_45 రాగం, తానం, పల్లవి : ఎమ్. ఎ. కళ్యాణకృష్ణ భాగవతార్; వి. సేటురామయ్య : వయొలిన్; కాట్రగడ్డి మూర్తి అయ్యర్: మృదంగం, 8_30 త్రోలలు కోరిన పాటలు, 8_50 పార్లమెంటులో నేడు, 8_55 నేటి విశేషం, 9_00 అంగ్లములో వార్తలు, 9_30 కవితాగోష్ఠి, 10_35 జన గణ మన, ప్రసార సమాప్తి.

# నర్సాపురం-తిరుపతి ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభం

నరసాపురం, మార్చి 10—నరసాపురం నుంచి తణుకు మీదుగా తిరుపతి వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఇక్కడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పరిరేటి రామకృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

ఈ బస్సు నరసాపురంలో మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి తణుకు, రాజేశ్వర్లగ

# కోలారులో టంకసాల నిర్మాణ ప్రతిపాదన

## హైదరాబాద్‌లో ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10— మైసూర్ రాష్ట్రంలోని కోలారులో టంకసాల నెలకొల్పాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన ఇక్కడ ప్రభుత్వం టంకసాలలో పనిచేస్తున్న ఉద్యోగులలో ఆందోళన కలిగించింది

స్టాన్లీ మింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. ఎస్ మహదేవసింగ్ మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ హైదరాబాద్ టంకసాల మూసివేస్తామని ప్రభుత్వం ప్రకటించ నప్పటికి ఇక్కడ టంకసాలను మూసివేస్తారని అందులో పనిచేసే ఉద్యోగులు భయపడుతున్నారని చెప్పారు. కోలారులో టంకసాల నిర్మాణం తలపెట్టబడిన దృష్ట్యా, ఇక్కడ టంకసాల అనవసరమనే భావం కలుగగలదేమో నని వారు భయపడుతున్నారని శ్రీ మహదేవసింగ్ పేర్కొన్నారు.

ఈ అంశంపై కొద్దిరోజుల క్రితం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ ఎ. కోహ్లా వద్దకు రాయబారం వెళ్ళినట్టు తెలుస్తున్నది. హైదరాబాద్ టంకసాలలో ప్రవర్తించిన పాశ్చాత్యుల శాంతి, సామర్థ్యాలను శ్రీ కోహ్లా ప్రశంసించి తాను ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి గొనివెడతానని రాయబారవర్గానికి వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

శ్రీ బి. ఎస్. మహదేవసింగ్ మొన్న ఈ సందర్భంలో రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిని కలుసుకొని, ఈ విషయాన్ని ప్రభుత్వస్థాయిలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి గొని వెళ్ళవలసిందిగా అభ్యర్థించారు.

శ్రీ మహదేవసింగ్ మొన్న ఉదయం కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్యను కూడా కలుసుకొన్నారు.

---

మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించే ప్రతిపాదన కలదని మార్చి 10 వ తేదీన అసెంబ్లీలో హోం మంత్రి శ్రీ పి. కక్కన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.


మొత్తం బహుమతులు

3600

ప్రథమ బహుమతి 7 లక్షలు

[illegible] సాంఘిక సంక్షేమ లక్కీ టికెట్టు

డ్రా 20-3-64

వైవాహిక సంబంధాల్లో బహుమతిగెల్చుకోవటం ఒక టికెట్టు కొంటే, ఒక బహుమతి వస్తుంది, పొందగలవు ఒక టికెట్టుకూ 5/- అర్థ టికెట్టు హక్కుకూ 2-50. వెల ఎం ఓ ద్వారా

జోసెఫ్ ఇగ్నాటియస్,

కొచ్చిన్-1-దు పంపండి

పోస్ట్ నెం 24914



## నిర్యాణము

నా భార్య శ్రీమతి సావిత్రమ్మ వయస్సు 36 సం॥ 8-3-64 తేదీ తెల్లవారుఝామున గం. 2-15 ని॥లకు నా స్వగృహమైన అప్పనవీడు జంక్షన్‌లో నా పుత్ర, పుత్రిక, బంధు, మిత్రులను దుఃఖ సముద్రములో ముంచి పరమపదించినారని, పెద్ద కర్మ 21-3-64 తేదీ శనివారం జరుపబడునని తెలియజేయదగినది

ఇట్లు, జరుగు పోతురాజు,

పంచాయతీ ప్రెసిడెంట్, అప్పనవీడు జంక్షన్


# "అత్యయిక స్థితిలో పారిశ్రామిక శాంతి అవసరం"

## రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. మహాసభలో ముఖ్యమంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 10— శ్రామిక ప్రజల సముచిత వత్తులలో పటిష్టమైన శక్తిగా రూపొందాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి మహాసభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

ఈ ట్రేడ్ యూనియన్ సంస్థను పటిష్టం చేయడానికే కాక, ఉత్పత్తుల పెంపుదలకు కూడా కృషిచేయాలని, మేనేజిమెంటు, కార్మికుల మధ్య సత్సంబంధాలు పెంపొందాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

నేటి అత్యయిక పరిస్థితిలో పారిశ్రామిక శాంతి అవసరమని, ఇది దేశ విస్తృత ప్రయోజనాలకు కూడా ఉపకరించగలదని ఆయన వాక్రుచ్చారు.

తొలుత మహాసభకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం నేరారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మహాసభ జయప్రదం కావాలని కోరుతూ దీవించారు.

ఐ. ఎన్. టి. యు. సి. సంస్థను శక్తివంతం చేయడానికి, కార్మికులలో సమైక్యాన్ని సాధించడానికి కృషి చేయాలని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధించారు.

అత్యయిక పరిస్థితిలో రక్షణ నిధికి విరాళాలు సేకరించడంలో తీవ్ర కృషి చేసిన ఐ. ఎన్. టి. యు. సి. నాయకులను శ్రీ రెడ్డి అభినందించారు.

కొన్ని చిక్కులు ఎదురవుతున్నప్పటికి ఐ. ఎన్. టి. యు. సి. సంస్థ అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి చెప్పారు.

శ్రీ జి. సంజీవరెడ్డి రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

### కొత్త కార్యవర్గం

ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు: శ్రీ జి. సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు వేదుల జగన్నాధరావు, జి. వెంకటస్వామి, ఎమ్. వి. సోమసుందరం. ఎన్. ఎమ్. రామస్వామి, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎమ్. వి. నుత్యారావు, కార్యదర్శులు: శ్రీయుతులు ఎస్. నారాయణరెడ్డి, ఎమ్. నవాజ్ ఖాన్, కె. హనుమంతప్ప, జి. అంజనేయశర్మ, కోశాధికారి శ్రీ ఎన్. వి. సత్యనారాయణ.

శ్రీయుతులు జె. వి. నరసింగరావు, టి. అంజయ్య, ఎమ్. ఎ. రషీద్, ఎమ్. ఎమ్. ఎ. హసీమ్, టి. గోవిందసింగ్, మంజిక్ సింగ్, మహమ్మద్‌గౌస్‌లు సభ్యులుగా వర్కింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

---

పశ్చిమ బెంగాల్‌లో జనవరిలో జరిగిన అల్లర్లలో నష్టపడిన వారలకు సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు ఇరవై లక్షల రూపాయల సొమ్మును ఖర్చు చేసినట్టు మార్చి 9 వ తేదీన అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రిణి కుమారి అపాజైత్రి తెలియచేసినట్టు కలకత్తా వార్త.

# తెలంగాణా ఉద్యోగుల సాధక బాధకాలు

## దర్యాప్తుకై ఉన్నతాధికార సంఘాన్ని నియమించే విషయమై యోచన

### తెలంగాణా ప్రాంతీయ సంఘం సిఫార్సులను కూడా పరిశీలించగలమని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 10—

తెలంగాణా ఉద్యోగులకు తగు సౌకర్యాలు లభించడం లేదన్న ఆరోపణపై దర్యాప్తు జరిపించడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ వి. నాగభూషణరావు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ తెలంగాణా ప్రాంతీయ కమిటీ అనేక విషయాలపై సిఫార్సులు చేసిందని, వాటిని సాధ్యంగా పరిశీలించినమీదట ప్రభుత్వం సముచితమైన నిర్ణయాలు తగునని చెప్పారు.

తెలంగాణా ఉద్యోగుల ప్రమోజనాలను కాపాడే విషయంలో ప్రాంతీయ కమిటీ చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని, అనుమానా స్పదంగా వున్న విషయాలపై కేంద్ర ప్రభుత్వం సలహాలను పొందగలమని శ్రీ రెడ్డి తెలియజేశారు.

ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు భావిస్తున్న ఉద్యోగులు ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళే హక్కు కలదని, అటువంటి వానిపై కేంద్రం చేసే నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం పాటించవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగుల సీనియారిటీ లేదా, సర్వీసుల విలీనం చేసే విషయంలో ఉద్యోగులు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు తెలియవచ్చింది.

తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని ఈ విషయమై దర్యాప్తు జరపడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని తెలంగాణా ప్రాంతీయ సంఘం సిఫార్సు చేసిందని ఈ సిఫార్సును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

విద్యామంత్రి తరఫున మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ ఎమ్. అర్. అప్పారావు శ్రీ కె. నారాయణరెడ్డి ప్రశ్నకు సమాధాన మిస్తూ వృత్తి విద్యా కళాశాలలలో అడ్మిషన్‌ల జాబితాలను తయారు చేసే విషయంలో ఒక్క అనంతపురంలో తప్ప మిగతాచోట్ల ఆలస్యం కాలేదని చెప్పారు.

ఆలస్యం జరిగే పరిస్థితిని నివారించడానికి అన్ని ఇంజనీరింగు కళాశాలలలోను, విద్యార్థుల ప్రవేశానికి ఒకేవిధమైన నిబంధనలను రూపొందించాలని ప్రభుత్వం నిశ్చయించినట్టు మంత్రి తెలియజేశారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ వృత్తివిద్య కళాశాలలో విద్యార్థుల యోగ్యతనుబట్టి, సీట్లను కేటాయించడం జరుగుతున్నదని చెప్పారు.

శ్రీ జి. సి. కొండయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంజనీరింగు, వైద్య కళాశాలలలో సీట్లసంఖ్యను ప్రభుత్వం పెంచినదని, వ్యవసాయ, పశువైద్య కళాశాలలలో సీట్లను పెంచలేదని మంత్రి తెలిపారు.

59 మంది రిటైర్ అయిన వైద్యశాఖాధికారులు తమను తిరిగి పదవులలో నియమించవలసిందిగా దరఖాస్తులు పంపించారని, వారిలో 29 మందిని ప్రభుత్వం నియమించినదని, శ్రీ టి. కె. ఆర్. శర్మ ప్రశ్నకు ఆరోగ్యశాఖ మంత్రి సమాధానం చెప్పారు

రాష్ట్రంలో వైద్యశాఖాధికారుల పదవులలో 113 ఖాళీగా వున్నవని ఆయన తెలియజేశారు

శ్రీ ఏ సర్వేశ్వరరావు ప్రశ్నకు ఆరోగ్యశాఖమంత్రి సమాధానమిస్తూ రాష్ట్రంలో ప్రస్తుతం డాక్టర్ల కొరత వున్నందువల్ల ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యవిద్యా పట్టభద్రులు లేకుండా రెండేళ్ళపాటు పనిచేయాలన్న పథకం ఆచరణ సాధ్యంకాదని వివరించారు.

## గ్రామవైద్యులకు పరీక్షల నిర్వహణ

గ్రామవైద్యుల కోర్సును ఉపసంహరించి నందువల్ల మొదటిసారి జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులు కాని అభ్యర్థులకు తిరిగి పరీక్షలు నిర్వహించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని దీనిని త్వరలో నిర్ణయం చేయగలదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు ఆరోగ్యశాఖమంత్రి సమాధానంగా తెలియజేశారు.

శ్రీ వి. శ్రీ కృష్ణ ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దామరాజు మహాలక్ష్మి అనే పేదరుల శ్రీగత యేడాదిలో ఆగస్టు 27 వ తేదీన ఆత్మహత్య చేసుకున్నట్టు దర్యాప్తువల్ల తేలిందని చెప్పారు,

మెట్రిక్యులేటీ వార్డులలో నర్సుల సంఖ్యను పెంచాలని శ్రీ బి. వి. ఎల్. నారాయణ చేసిన సూచనను పరిశీలించడానికి మంత్రి అంగీకరించారు.

తృతీయ ప్రణాళికా పథకాలను తగ్గించే దృష్టితో లోగడ నిర్ణయించిన ప్రకారం రాష్ట్రంలో 18 పారిశ్రామిక వాటికలకు బదులు ఐయిదింటినే స్థాపించడానికి ప్రభుత్వం నిశ్చయించినదని పరిశ్రమల మంత్రి తెలియజేశారు.

శ్రీ సి. మల్లికార్జున ప్రశ్నకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి సమాధానమిస్తూ కొండజాతులవారు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలలో తమ పేర్లను నమోదు చేసే పద్ధతిని రద్దుచేసే ప్రతిపాదన పరిశీలనలో కలదని తెలియజేశారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి సమాధానమిస్తూ. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్ల పదవీ కాలాన్ని పొడిగించ[illegible] ప్రభుత్వం భావించడంలేదని చెప్పారు.

# 150 వేల మంది కార్మికుల ప్రదర్శనలు

## అధిక ధరలకు నిరసగా

హైదరాబాద్, మార్చి 10— అధిక ధరలను తగ్గించాలని, వేతనాలను పెంచాలని, బ్యాండులను జాతీయంచేయాలని, కరువు భత్యాన్ని జీవన వ్యవనూచికతో కలపాలని కోరుతూ రాష్ట్రంలో 150 ఫ్యాక్టరీలు ఇతర వాణిజ్య సంస్థల ముందు 150 వేల మంది కార్మికులకు పైగా ప్రదర్శనలు జరిపినట్టు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు,

ఎ ఐ. టి యు. సి ప్రారంభించిన జాతీయోద్యమంలో ఈ ప్రదర్శనలు రెండవ దశకు చెందినవని ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్ పత్రిక వ్యవహారం

## పత్రిక యజమాని రిట్ పిటిషన్ హైకోర్టుచే నిరాకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 10—హైదరాబాద్‌లో కొంతకాలం నిర్వహించిన తర్వాత మూసివేయబడిన తెలుగు దినపత్రిక "ఆంధ్రరత్న" యజమాని శ్రీ సిహెచ్ వి పి మూర్తిరాజు హైకోర్టు ఉత్తరువును ప్రశ్నిస్తూ, దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలరావు ఎక్బోటే నిరాకరించారు.

ఆంధ్రరత్న" వర్కింగ్ ఎడిటర్‌గా పనిచేసిన శ్రీ మోచర్ల కృష్ణమూర్తికి వేతనానికి సంబంధించిన బకాయిలను చెల్లించాలని లేబర్ కోర్టు చేసిన ఉత్తర్వును న్యాయమూర్తి ప్రవవరచారు

## శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటన

హైదరాబాద్, మార్చి 10 —ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ నెల 16 వ తేదీన ఇక్కడనుంచి కారులో బయలుదేరి నల్గొండ వెడతారు

నల్లగొండలో నూరుపడకలతో నిర్మించతలపెట్టిన జిల్లా అనుపత్రి శంకుస్థాపన ఉత్సవానికి ఆయన అధ్యక్షత వహిస్తారు. ఆ రోజు రాత్రికి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# గణపేశ్వర దేవాలయం వ్యవహారాలు

## వారసులు కాని ట్రస్టీలచే రిట్ పిటిషన్ దాఖలు: హైకోర్టు అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—నివి తాలూకా గణపేశ్వరం దేవాలయ నిర్వహణ విషయమై హిందూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ చేసిన ఉత్తర్వులను నిలిపివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ గోపాలరావు ఎక్బోటే నేడు ఉత్తర్వు జారీ చేశారు.

ఈ వ్యవహారంలో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఆయన అంగీకరించారు.

కేసు వివరాలు ఈ క్రింది విధంగా వివరించబడినవి :

గణపేశ్వరస్వామి, సంగమేశ్వరస్వామి దేవాలయాలకు ట్రస్టీ పదవికి వారసుడుగా వచ్చిన శ్రీ మండలి వెంకటస్వామి(ఎం.పి.)లో కాకినాడలోని డిప్యూటీ కమిషనర్ పై దేవాలయాల వ్యవహారాలపై లోగడ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. ట్రస్టీగా వున్న శ్రీ మండలి వెంకటస్వామి పై వచ్చిన 19 ఆరోపణలను పురస్కరించుకుని, ఈ దేవాలయాల నిర్వహణకు ట్రస్టీల బోర్డును, మరొక ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమించారు.

ట్రస్టీ దేవాదాయ,ధర్మాదాయ కమిషనర్‌కు అప్పీలు చేసుకొనగా, కమిషనర్ 19 ఆరోపణలను పరిశీలించి, వాటిని అంగీకరించినప్పటికి ఎగ్జిక్యూటివ్ అధికారి సహాయంతో దేవాలయాలను నిర్వహించడానికి సమ్మతించారు.

వారసులుగాని ట్రస్టీలను సంవత్సర కాలం వరకు నియమించే పద్ధతినిఉపసంహరించారు.

దేవాలయాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, వాటిని సక్రమంగా నిర్వహించాలన్న పరతుపై వారసుడుగా వున్న ట్రస్టీని తన పదవిని కొనసాగించడానికి కమిషనర్ అంగీకరించారు.

డిప్యూటీ కమిషనర్ (కాకినాడ) పథకం ప్రకారం నియమించబడిన వారసులుగా లేని శ్రీ భోగాటి వెంకటజనవరావు, మరి నలుగురు ట్రస్టీలు డిప్యూటీ కమిషనర్ పథకంలోని అంశాలను సవరించడంలో కమిషనర్‌కు గల అధికారాలను ప్రశ్నిస్తూ హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.

ఈ రిట్‌పిటిషన్‌ను జస్టిస్ గోపాలరావు ఎక్బోటే అంగీకరించారు.

---

ప్రజాసోషలిస్టు, సోషలిస్టుపార్టీలవిలీనీకరణ ప్రతిపాదనపట్ల హర్షం ప్రకటిస్తూ తమిళనాడ్ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం తీర్మానించినట్టు కోయంబత్తూరు వార్త.

# సెకండరీ ఉపాధ్యాయుల ఏడు ముఖ్యమైన కోరికలు

## 20 వ తేదీన లోకసభ స్పీకర్‌కు లక్షమంది సంతకాలతో విజ్ఞాపనపత్రం సమర్పణ

రాయపూడు, మార్చి 10—

తమ ముఖ్యమైన ఏడు కోరికలను తెలియజేస్తూ, మొత్తం దేశంలోని ఒక లక్షమంది సెకండరీ ఉపాధ్యాయులు సంతకాలు చేసిన విజ్ఞాపన పత్రాన్ని మార్చి 20 వ తేదీన న్యూఢిల్లీలో లోకసభ స్పీకర్‌కు సమర్పించనున్నట్టు మధ్యప్రదేశ్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ బి. సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఉపాధ్యాయుల సప్త వాంఛితాలు ఇవి: (1) మొత్తం దేశానికి ఒకే విధమైన సెకండరీ విద్యా విధానం, (2) ఒకేవిధమైన వేతనాలు, ఇతర ఉద్యోగ నిబంధనలు, (3) శాసనం ద్వారా ఉద్యోగ భద్రత కల్పన, (4) ప్రభుత్వేతర సంస్థలలో ఉపాధ్యాయుల పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టడం, (5) రాష్ట్రాలపై, కేంద్ర పాలిత ప్రాంతాలపై సక్రమంగా పర్యవేక్షణ అధికారాలను నిర్వహించడానికి సెకండరీ ఎడ్యుకేషన్ గ్రాంట్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం. (6) శాసన మండలులలో ఉపాధ్యాయుల నియోజకవర్గాలను కొనసాగించడం, (7) ప్లానింగ్ కమిషన్ లాలూకు విద్యా ఉపసంఘం, కేంద్ర విద్యా సలహా సంఘం, రాష్ట్ర విద్యాసంఘాల సమేతంగా అన్ని విద్యా సంస్థలలో ఉపాధ్యాయ సంఘాలకు ప్రాతినిధ్య మివ్వడం.

ఉపాధ్యాయుల రాయదారవర్గంవారు మార్చి 21వ తేదీన లోకసభ స్పీకర్‌ను, ఇతర సభ్యులను కలుసుకుని తమ కోరికల ప్రణాళిక గురించి వివరిస్తారని శ్రీ సింగ్ ప్రకటించారు.

మార్చి 18వ తేదీన కేంద్ర విద్యామంత్రి గౌరవార్థం ఉపాధ్యాయులు సన్మానసభ జరుపుతారనికూడా ఆయన చెప్పారు.

# ఎన్. సి. సి. శిబిరం: హైదరాబాద్‌లో ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 10—ఇన్‌స్పెక్టర్ల నిబ్బందిని ఎన్నిక చేసుకొనే నిమిత్తం ఎన్. సి. సి. యూనిట్ల కాడర్ శిబిరాన్ని ఏప్రిల్ నెలలో ప్రారంభించి మే అయిదవ తేదీవరకు ఇక్కడ నిర్వహిస్తారు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ఎన్. సి. సి. యూనిట్ అధికారుల ద్వారా పంపాలి.

# కోయిలకుంట్ల హత్యకేసు

## ఆరుగురు ముద్దాయిల విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—కోయిలకుంట్ల హత్యకేసులో ప్రాసిక్యూషన్ వారం ఆస్తిగా వున్నారని, ప్రత్యక్ష సాక్షి కథనం కూడా పూర్తిగా సమ్మతాన్నిచ్చేదిగా వున్నదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి అభిప్రాయపడుతూ ఈ కేసులో ముద్దాయిలుగా వున్న ఆరుగురిని విడుదల చేయవలసిందిగా ఉత్తర్వు చేసింది.

డివిజన్ బెంచ్‌లో జస్టిస్ పి. జగన్నాథ రెడ్డి, జస్టిస్ వెంకటేశంలు వున్నారు.

ఈ కేసులో ముద్దాయిలుగావున్న ఆరుగురు వాళ్లు చేసిన క్రిమినల్ అప్పీలును హైకోర్టు అంగీకరించింది.

కర్నూలుజిల్లా నెడున్పుజడ్లి, ఈ ఆరుగురు ముద్దాయిలకు ఐ.పి.సి. 147, 302 సెక్షన్ల క్రింద యావజ్జీవ శిక్షలు విధించారు. ఈ శిక్షలను హైకోర్టు డివిజన్ బెంచి రద్దుచేసింది.

ప్రాసిక్యూషన్ వాదన ప్రకారం పై ఆరుగురు ముద్దాయిలు చట్ట విరుద్ధంగా ఒకచోట గుమిగూడి, 1962 జూన్ 15 వ తేదీన దాల అంకిరెడ్డి అనే వ్యక్తిని హత్యచేశారని తెలుస్తున్నది. ప్రాసిక్యూషన్ తరఫున ఒక్క ప్రత్యక్ష సాక్షిని మాత్రమే విచారించారు.

---

ఆదాయం పన్ను, సూపర్‌టాక్స్, సర్‌చార్జీల విషయంలో రిబేట్ సౌకర్యాన్ని ప్రత్తి మిల్లు పరిశ్రమకు విస్తరింప చేయాలని ఇండియన్ కాటన్ మిల్స్ ఫెడరేషన్‌వారు కేంద్ర ఆర్థిక మంత్రిని కోరినట్టు పొందాలు వార్త.

# "ఉత్తమ దేశభక్తుడు శ్రీ గాడిచర్ల హరి సర్వోత్తమ రావు"

## హైదరాబాద్ స్మారక సభలో పలువురి జోహార్లు

హైదరాబాద్, మార్చి 10—స్వర్గీయ గాడిచర్ల హరిసర్వోత్తమరావు స్మారక సభ గత గురువారం నాడు ఇక్కడి కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఏర్పాటు చేయబడింది.

సభకు ఆంధ్ర శాసనసభా స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్బారెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ, శ్రీ గాడిచర్ల హరి సర్వోత్తమరావు నిస్వార్థ సేవకుడు, వందేమాతరం ఉద్యమంలో గణనీయమైన సేవ చేశారని, ఆయన ఉత్తమ దేశభక్తుడు అభివర్ణించారు.

పూర్వపు దత్తమండలానికి "రాయలసీమ" అని నామకరణం చేసినది. శ్రీ హరిసర్వోత్తమరావు గారేనని ఆయన తెలియజేశారు.

శ్రీ హరి సర్వోత్తమరావుగారు స్వాతంత్రోద్యమం, పరోజన విద్య, గ్రంథాలయోద్యమం మొదలైన ప్రజాతంత్రాలను పురోగమింప జేసిన మహనీయుడని వివరించారు.

రాష్ట్ర దుర్వినియోగ శాఖ మంత్రి శ్రీ ఎం. అర్. అప్పారావు, శ్రీ గిడుగు సీతాపతి శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రభృతులు హరి శ్రీ హరిసర్వోత్తమరావు గారి బహుముఖ సేవను కొనియాడుతూ ప్రసంగించారు

---

## కృతజ్ఞత

మా తండ్రిగారైన శ్రీ పన్నెపల్లి హనుమంతరావుగారి అకాల విషాదకరమైనమరణమునకువిచారిస్తున్న ఈదుఃఖ సమయంలో మాపుత్రైర్యం కొలుపుటకై తమ హృదయపూర్వకమైన సంతాపమును మాకు తెలియపర్చిన అనేక సంస్థలకు, మా శ్రేయోభిలాషులకు, బంధువులకు, మిత్రులకు మా కృతజ్ఞత తెలుపుకొనుచున్నాము. ఒక్కొక్కరికి విడివిడిగా కృతజ్ఞత తెలుప లేకున్నందులకు మిక్కిలి విచారిస్తున్నాము.

యం. వి. నారాయణరావు.

యం. మారుతిరావు,

యం, క్రిష్ణమూర్తి.

నెల్లూరు, 9-3-64.


మార్చి 14 ప్రారంభం

RF RAGHURAM FILMS (P) LTD. రఘురామ్ ఫిల్మ్స్

కర్తవ్యాలు కోడలు

నిర్మాత-దర్శకుడు. కె. హేమాంబరధరరావు

ఆంధ్రప్రదేశ్ వాణీ రిలీజ్ మైసూరు సూర్యాఫిలిం ఎక్స్ఛేంజ్ బెంగుళూరు



విజయ పబ్లిసిటీస్


# రేవుల వేలంపాట

పి డబ్ల్యు డి ఆర్ అండ్ బి ఖమ్మం జిల్లాలో యున్న (1) కూనవరము (2) తాలిపేరు పెర్రీలను ఒక సంవత్సరమునకు అనగా ది॥ 1-4-1964 నుండి 31-3-1965 వరకు నడుపుకొనే హక్కు ఆయా తేదీలలో, ఆయా స్థలములో, ఆయా ప్రభుత్వ అధికారులచే వేలం వేయబడును. సదరు రేవు పాట తాలూకు పూర్తి వరకు ఆఫీసు పని చేయు కాంట్రాక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆర్ అండ్ బి ఖమ్మం కార్యాలయమునుండి గాని, లేక ఎసిస్టెంట్ ఇంజినీరు (హైవేస్) భద్రాచలం గారి కార్యాలయమునుండి పొందవచ్చును పాట కాంట్రాక్టు కట్టవలసిన దరావతు సొమ్ము మోతుబరి సర్టిఫికేటు, ప్రభుత్వంవారి పాట మొత్తమును యీ దిగువ అతూ రేవులకు ఎదురుగా గుర్తింపబడియున్నది.

| క్రమ సంఖ్య | రేవు పేరు | ఎంత మొత్తము నకు మోతుబరి సర్టిఫికేటు ఇవ్వవలసినది | వేలం తేదీ | కట్టవలసిన దరావత్తు సొమ్ము | ప్రభుత్వము వారి పాట ప్రారంభం | వేలము వేయు స్థలం వేలం వేయు ఆఫీసరు పేరు |
|---|---|---|---|---|---|---|
| 1 | కూనవరంరేవు భద్రాచలం తా॥ సబర్డినేట్ స్వంత లేక కిరాయికు తెచ్చుకొని ఓడలను నడుపుచుచు | రు 10,000/- | 20-3-64 | రు 400/- | రు 4,000/- | భద్రాచలం పారెస్టు బంగళాలో అసిస్టెంట్ ఇంజినీర్ (హైవేస్) భద్రాచలం గారిచే |
| 2. | తాలిపేరు నూగూరు తా॥ తాలిపేరు వాగుపైన స్వంత లేక కిరాయికు తెచ్చుకొని ఓడలను నడుపుచుచు | రు 500/- | 21-3-64 | రు 10/- | రు 100/- | దండుపేట ఇన్‌స్పెక్షన్ బంగళాలో అసిస్టెంట్ ఇంజినీర్ (హైవేస్) భద్రాచలం గారిచే |

సయ్యద్ బాదషా మొహిద్దీన్,

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి. డబ్ల్యు డి (ఆర్ & బి)

ఖమ్మం డివిజన్.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2, Editor: Narla Venkateswara Rao